# సమర్థ సద్గురు

## ఆధ్యాత్మిక మాసపత్రిక

శ్రీకాళీగార్డెన్స్ ఆశ్రమం - 522508, గుంటూరు జిల్లా
ఫోన్ (0863) 2293645, 2293862, 2293206.
web : www.mathaji-babuji.org samardhasadguru@rediffmail.com

సంపాదక వర్గము
డి.జె. బాలకృష్ణ లాల్
మిస్. పి. ఇందిరాదేవి
డా॥ యమ్. స్వర్ణముఖి

సంపుటి 38 సంచిక 3
పేజీలు 44
నవంబర్ 2018

5సం॥ల చందా రూ. 250
2సం॥ల చందా రూ. 120
సంవత్సర చందా రూ. 60
విడిప్రతి వెల...... రూ. 5

బ్యాంక్ డ్రాఫ్టు Y.S.C.K.P.M చారిటబుల్ ట్రస్ట్ , A/C సమర్థ సద్గురు ,పేరుతో డ్రా చేయండి.
M.O, బ్యాంక్ డ్రాఫ్టు పంపవలసిన చిరునామా
మేనేజరు
సమర్థ సద్గురు మాగజైన్
శ్రీకాళీగార్డెన్స్ - 522508, నంబూరు
గుంటూరు జిల్లా

printed and published by C.V. Ramana Babu on behalf of YOGINI SRI CHANDRA KALI PRASADA MATHAJI CHARITABLE TRUST and Printed at Samardha Sadguru Publications, D.No. 3-499, Sri Kali Gardens Ashram, Nambur - 522508, Guntur Dist., Andhra Pradesh and Published at D.No. 3-499, Sri Kali Gardens Ashram, Nambur - 522508, Guntur Dist., Andhra Pradesh, Editor DUGGIRALA JAGANMOHANA BALA KRISHNA LAL

**ఈ సంచికలో** ............................ ....... **పేజీ**

భద్రవాక్యం ......................................4
శ్రీబాబూజీ ఉవాచ...................................... 6
అమ్మమాట...................................... 9
వీర భద్రుడు .. .......... ......................................12
శ్రీబాబు బృందావన ధామము- శ్రీ స్వామి నారాయణ్ అక్షరధామము ..............................13
హృదయమే శివ మందిరమ్ .................15
వార్తా లహరి ....... ......................... .......................18
యోగిరాజ్ వామనరావు గులవాణి మహారాజ్ ..................19
స్వచ్ఛ భారత్ ..... ........ ........ ........ ... ......................21
హైదరాబాద్ శాఖలో కార్యక్రమాలు....24
శ్రీ లక్ష్మీదేవి ............................ ............... ...................25
భగవంతుడే మన మేలుకోరేవాడు .............27
శ్రీకృష్ణ కర్ణామృతము ......................................28
శ్రీకాళీగార్డెన్స్ కార్యక్రమాలు.............................29
పరిప్రశ్న ...................................... ..31
దంతరుచి ......................................34
కైవల్యోపనిషత్ ... ......................................36
సమర్థ సద్గురునాధుని దివ్యచరిత్ర.....39
విష్ణు కథలు ...... ......................... ...................41

# భద్ర వాక్యం

- పరాశర ప్రసాద్

## అమృతబిన్దూపనిషద్

**మన యేవ మనుష్యాణాం, కారణం బన్ధమోక్షయోః।**

**బన్ధాయ విషయాసక్తం, ముక్త్యైనిర్విషయమ్॥**

మానవులు సాధారణంగా రెండు రకాలుగా వుంటారు. వారు ఉత్తమ సంస్కారం కలవారు మరియు సంస్కారహీనులు. ఉత్తమ సంస్కారం కలిగినవారు తత్త్వమునందు ఆసక్తి కలిగి వుంటారు భగవంతుని ఉనికిని గుర్తించినవారు. సంస్కారహీనులైన మానవులు తాము నమ్మినది, అనుకున్నది, విశ్వసించినది యదార్థమని భావిస్తారు. వేరొకరు మరేది చెప్పినా విశ్వసించరు. వారితో తర్కానికి దిగుతారు. అవసరం అనుకుంటే తాము అనుకున్న దానిని సాధించడానికి దేనికైనా సిద్ధపడతారు. మానవులెవరైనా భావనా కేంద్రమైన సంకల్పములను జనింప జేసే మనసున్నవారు.

మనస్సు బహిర్ముఖమై ప్రాపంచిక విషయాదులతో పరిసరాలతో సంబంధాన్ని ఏర్పరచుకుంటుంది. అదే మనస్సు అంతర్ముఖమై తన స్వస్థానాన్ని చేరితే ప్రాపంచిక సంబంధం తెగిపోతుంది. అందువలన మనసున్న మానవుడికి బంధానికైనా, మోక్షానికైనా మనస్సే తోడ్పడుతుంది. అయితే, ముందుగా బంధమంటే ఏమిటో తెలుసుకోవాలి. మనస్సు బహిర్ముఖమైనప్పుడు, జన్మాంతర వాసనల ప్రభావం చేత, గుణాలు ప్రేరణ చెంది, ఇంద్రియాల సహాయంతో కర్మాచరణ సంభవిస్తుంది. కర్మఫలమే బంధమవుతుంది. మనస్సు సంకల్పముల సంపుటి. అందువలన విషయాసక్తమైన మనస్సే బంధానికి కారణం అవుతుంది. మానవుడు ఏ కార్యం నిర్వహించినా తాను మానసిక ఆనందం పొందటానికే సుమా! అయితే విషయాసక్తమైన మనస్సు దేహేంద్రియాల ద్వారా తాను బాహ్య ప్రపంచంలో ఆనందాన్ని పొందటానికి చేసే ప్రయత్నాలన్నీ వ్యర్థమైనవే. ఎందువలనంటే వాటి ద్వారా పొందే ఆనందం క్షణికమైనది, అశాశ్వతమైనది. మానవుడు యదార్థంగా పొందాలనుకున్న ఆనందాన్ని బహిర్ముఖమైన మనస్సుతో పొందలేక అసంతృప్తితో జీవిస్తున్నాడు. ఆ అసంతృప్తికి కారణమే వాసనగా మిగిలి జన్మకి తీసుకు వస్తున్నది. అదే నిజమైన బంధము.

అందుకే విషయాసక్తి వలన కలిగిన బంధాన్ని త్రెంచుకోవాలంటే

మనస్సు నిర్విషయమవ్వాలి. బహిర్ముఖమైన మనస్సు నిర్విషయమవటం అసంభవం. మనస్సు అంతర్ముఖమై తన స్వస్థానాన్ని చేరినప్పుడు నిర్విషయమవుతుంది. నిర్విషయమైన మరుక్షణమే మానవుడు ముక్త పురుషుడు. సద్గురుదేవులు 'మనస్సు ఎలా బంధానికి, మోక్షానికి రెండు విధాలుగా దోహదపడుతుందో తెలియజేస్తూ, ఒకే తాళం చెవి, తాళం వేయడానికి, తీయడానికీ కూడా తోడ్పడటం లేదా?' అని ప్రశ్నించేవారు.

## పెదనిండ్రకొలను శాఖలో కార్యక్రమాలు

నవంబర్ 2018

02 శుక్ర - శ్రీ గురుదశమి - రాత్రి 7గం.లకు శ్రీ సద్గురుపాద పూజ.

06 మంగళ - నరక చతుర్థశి

07 బుధ - దీపావళి

23 శుక్ర - కార్తీక (గురు)పూర్ణిమ, గురునానక్ జయంతి, ఉదయం 11గం.లకు శ్రీసద్గురుపాదపూజ, భక్త సమారాధన

**డిసెంబర్ 2018**

02 ఆది - శ్రీ గురు దశమి, రాత్రి 7గం.లకు శ్రీ సద్గురు పాద పూజ.

16 ఆది నుండి ధనుర్మాస ప్రారంభం. - నెలరోజులు ఉదయం 5గం.లకు శ్రీసద్గురుపాదపూజ; ; నగరసంకీర్తన. తిరుప్పావై; ముకుందమాల పారాయణ.

18 బుధ - ముక్కోటి ఏకాదశి

22 శని - పౌర్ణమి - దత్తజయంతి - రాత్రి 7గం.లకు శ్రీసద్గురుపాదపూజ.

31 సోమ - శ్రీ గురుదశమి, రాత్రి 7 గం॥లకు శ్రీ సద్గురు పాదపూజ.

పడవ నీటిలో ఉండవచ్చు,

కానీ నీరు పడవలో ఉండరాదు.

అలాగే

సాధకుడు సంసారంలో వుండవచ్చు,

కానీ సంసారాసక్తి అతనిలో వుండరాదు.

- శ్రీ రామకృష్ణ పరమహంస

# శ్రీబాబూజీ ఉవాచ - పరాశర ప్రసాద్

17-1-1980

శ్రీ బాబూజీ దర్శనార్థం అందరం కూర్చుని ఉన్నాము. “శ్రీ బాబూజీకి ఎందుకు అన్నిసార్లు మీరు పాదాభివందనం చేస్తారు. ఒక్కసారి చేస్తే చాలదా? సాష్టాంగ నమస్కారం ఎందుకు చేయాలి? రెండు చేతులతో నమస్కరిస్తే చాలదా? అలా చేయకపోతే నష్టం ఏమిటి? చేస్తే వచ్చే లాభం ఏమిటి?” అని మమ్మల్ని చరణ్‌దాస్‌గారు ప్రశ్నించారు. ఆయన ప్రశ్నకి సమాధానం చెప్పటానికి ప్రయత్నించేలోపు శ్రీ బాబూజీ దర్శనం యిచ్చారు. శ్రీ బాబూజీ రాగానే అందరం సాష్టాంగ నమస్కారము చేసుకున్నాము.



“పాపం ఎందుకయ్యా మీరంతా అలా సాష్టాంగ నమస్కారం చేస్తారు. మీ ప్రిస్టేజికి తక్కువేమో! మీరంతా చదువుకున్నవారు, లెక్చరర్స్ ఉన్నారు, ప్రిన్సిపాల్స్ ఉన్నారు. మీకు దేవాలయానికి వెళ్ళి భగవంతునికి నమస్కరించటానికి దేహాభిమానం అడ్డం వస్తుంది. కాని ముక్కు, ముఖము తెలియని, ఏమాత్రం పరిచయము లేనివ్యక్తి వద్దనుండి బస్సులోగాని, రైలులోగాని, అగ్గిపెట్టెగాని, సిగరెట్టుగాని అడిగి తీసుకోవటానికి ఏ దేహాభిమానమూ అడ్డురాదు. ఎందువలన? మనస్సు అక్కడ సమాధానపడింది కాబట్టి” అని శ్రీ బాబూజీ అన్నారు.

శ్రీ బాబూజీ ఇంకా బోధచేస్తూ “గురుదేవులకు సాష్టాంగ నమస్కారము అంటే వారి పాదాంగుష్ఠములు రెంటిని కలిపి పట్టుకుని, కన్నులకు, చెవులకు, నాసికాపుటములకు, జిహ్వకు, బుద్ధికి, మనస్సుకు తాకించి అవి చేసిన దోషములను గురువునకు అర్పణ చేయాలి. అట్లు చేసి గురుదేవుల చూపులో చూపు నిలిపినపుడు, గురుదేవులు దృగ్దీక్ష

ద్వారా ఆధ్యాత్మిక శక్తి ప్రసారం చేయటమేగాక, ఓంకార నాదముద్వారా, చిన్ముద్రద్వారా త్రిగుణాల నుండి జీవులను వేరుచేసి పరమాత్మలో ఏకంకమ్మని ఉద్బోధిస్తారు.”

అభయహస్తం అయిదు వేళ్లను చూపుతూ పంచభూతాత్మకమైన దేహముపైన, జగత్తుపైన భ్రాంతి చెందక పంచభూతాలను ప్రకాశింపజేస్తూ, వాటికి అతీతమై ప్రకాశించే పరమాత్మని ఆశ్రయించమని సూచిస్తుంది. చూశారా ఎంత గంభీరమైన అంతరార్థం ఉందో! సాష్టాంగ నమస్కారం చేసేటపుడు చేతులతో గురుచరణములను తాకుట ద్వారా బాహువులు శుద్ధిచెందుతాయి. శరీరము నేలకు ఆనించి రెండు పాదములను దగ్గరగా ఉంచిగాని, ఒకదానిపైనొకటి ఉంచిగాని నమస్కరించినపుడు సమస్త ఇంద్రియ దోషములు గురుదేవునకు సమర్పణ అవుతాయి. శిష్యుని సర్వ సమర్పణద్వారా పాపచింతన తొలగి పవిత్రుడౌతాడు. సకల దోషములు తొలగుతవి. అతనిలో ఆధ్యాత్మికశక్తి పెంపొందుతుంది. అగ్ని అన్నింటిని శుద్ధిచేస్తుంది కాని తాను అపవిత్రం కాదు.

గురుదేవులు శిష్యుల పాపాలను హరించి వారిని పునీతులను చేస్తారు. పంచ మహాభూతములన్నీ గురుదేవుల ఆధీనంలోనే ఉంటాయి. అష్టసిద్ధులు వారికి మంచినీటి ప్రాయము. అయితే సద్గురువులు అష్టసిద్ధులను వ్యాపారరీత్యాగాని, చౌకబారు గారడి విద్యగాగాని వినియోగించరు.

గురుదేవులకు నమస్కరించటం వారిని గౌరవించటానికి ఉద్దేశింపబడినదిగా భావింపరాదు. అది కేవలం శిష్యులు తరించటానికి ఉద్దేశింపబడినది. ఇంతటి ఉన్నతభావాలు ఎవరు తెలియజేస్తారు? వీటిని రహస్యంగా ఉంచి హిందూమత ధర్మానికి సరియైన భాష్యము చెప్పక మన మఠాధిపతులు హిందూమతాన్ని బలహీనపరచుటయేగాక, అనేకమంది భక్తులకు హిందూమత ధర్మంపై విశ్వాసము లేకుండా చేశారు. హిందూమతంలోని గొప్పతనాన్ని ఇతరులు గ్రహించి ఎన్నో విలువైన విషయాలను స్వంతం చేసుకొని లాభం పొందారు. హిందూమతానికి ప్రచారముగాని, ఆడంబరముగాని లేదు. దాని

సంస్కృతి అటువంటిది. ధర్మము ఏ మతమందైననూ ఒక్కటే. అట్టి ధర్మాన్ని ఆశ్రయించిన మహాత్ములు, జ్ఞానసంపన్నులు. వారే శ్రీ శంకర భగవత్పాదులవారు, బుద్ధుడు, రామకృష్ణ పరమహంస, గురునానక్, మహమ్మద్ ప్రవక్త, ఏసుక్రీస్తు మొదలైనవారు.

మహాత్ముల బోధలు అమృతప్రాయము. కాని వారి బోధలను, సిద్ధాంతాలను ఆచరించేవారు ఎంతమంది? గురుదేవుడు అంతటి శక్తిమంతుడా? ఆయన దృష్టి చేతనే అంత శక్తి కల్గుతుందా? మన సర్వ పాపములను హరించి మనలను పవిత్రులుగా చేయగలరా? అనే సందేహాలు మీ అందరి హృదయాలలో కలగటం సహజం. కాని అది యథార్థము. అగ్నిలో ఏ పదార్థము వేసినా దానిని దగ్ధంచేసి పవిత్రం చేస్తుంది. దానికి మలినం అంటదు. గంగలో ఎన్ని మలిన పదార్థాలు వేసినా మలినంకాదు. గంగకి, అగ్నికి అంతటి పవిత్రతని యిచ్చిన అనంత శక్తి స్వరూపులైన గురుదేవుల శక్తిని అంచనా వేయగల వారెవరైనా ఉన్నారా?

వారు చేతులు త్రిప్పి మహత్తులు ప్రదర్శించరు. అవి చేసేవారు వేరే ఉన్నారు. అది చెవిలో మంత్రం చేతిలో రూపాయి గురుదేవులు చేసే పని. సత్య గురువులు అట్టి గారడీ విద్యలను ప్రదర్శించరు. కాని వారు సదా తమ శిష్యులకు అభయ హస్తముద్వారా ఆధ్యాత్మిక కిరణాలను ప్రసరింపజేసి రక్షిస్తారు. అందుచేతనే శిష్యులు గురు సాన్నిధ్యాన్ని విడువరాదు. వారు సర్వదా రక్షింపబడతారు. సత్యగురువుల ఆశీస్సుల వలననే దేశం సుభిక్షంగా ఉంటుంది.

అయితే వారు ఆ విషయాన్ని తెలియనివ్వరు. అది దేవ రహస్యం. అందరి భూత, భవిష్యత్, వర్తమానాలు మహాత్ములకు తెలిసినా అది ఎవ్వరికి తెలియజేయరు. అది దేవ రహస్యము. కాని వారి ఆశీస్సులతో అందరికి రక్షణ చేకూర్చుతారు. గురుదేవులకు సాష్టాంగ నమస్కారము చేయుట ద్వారా, ఎట్టి అపవిత్రమైన దానికైనా వారు పవిత్రతను ఆపాదించగలరు" అన్నారు.

(గత సంచిక తరువాయి) **అమ్మమాట** - జపమాల ప్రసాద

# భజతామ్ ప్రీతి పూర్వకమ్

**ధ్యానమూలం గురోర్మూర్తిః । పూజా మూలం గురోః పదమ్ ।**
**మంత్రమూలం గురోర్వాక్యం । ముక్తి మూలం గురోః కృపాః ॥**

ఈ మహామంత్రాన్ని బట్టీపట్టి రోజూ పారాయణ చేస్తే చాలా? శ్లోకం కంఠస్థం వచ్చినంత మాత్రాన సరిపోతుందా? ఏనాటికీ అది సరికాదు. మన ధ్యానము, ధ్యాస, చింతన, భావన నిరంతరం దాని మీద పెట్టి, ఆచరణలో పెట్టిన నాడే, అది అనుభవానికి వస్తుంది. ఆ అనుభవం మన ఆచరణలో ప్రతిబింబిస్తుంది. నిరంతరం మనం ఆ ధ్యాసలోనే వుంటే, అదే మననానికి వస్తుంది. ప్రక్కవాడు ఆహారం తీసుకుంటే మన ఆకలి తీరదు. మన ఆకలి తీరాలంటే మన అన్నం మనమే తినాలి.



మరి కొంతమంది సంకీర్తన మాత్రం చేస్తే మనస్సు నిలుస్తుందా అని అడుగుతారు. శృతి, రాగ, లయలు మాత్రమే చూస్తుంటే ఎంతసేపు సంకీర్తన చేసినా లాభం లేదు. సంకీర్తన యందు, నామము నందు అనురక్తి కావాలి. అందుకనే భగవానుడు 'భజతామ్ ప్రీతిపూర్వకమ్' అని భగవద్గీతలో శెలవిచ్చాడు. చంటిపిల్లవాడికి ఏది పెట్టినా కడుపు నిండుతుంది, కాని వాడి తల్లి ఆ అన్నాన్ని మెత్తగా, గుజ్జుగా చేసి, ఎంతో ప్రేమతో, లాలనతో, గోరుముద్దలు చేసి తినిపిస్తుంది - అలాగే ఆ పసిబిడ్డకు నీళ్ళు పోసేటప్పుడు చక్కగా కాళ్ళమధ్య పడుకోబెట్టుకుని, నలుగుబెట్టి, పాటలు పాడుతూ లాల పోస్తుంది. ఇది 'ప్రీతి పూర్వకమ్' అంటే, 'భజ్' అనే ధాతువుకి 'సేవ' అనే అర్థం కూడా ఉంది. 'భజతామ్ ప్రీతి పూర్వకమ్' అంటే గురుసేవలో కూడా అది చాలా ముఖ్యము. లేకపోతే, 'వాడు ఇలా చేస్తున్నాడు, వీడు ఇలా చేస్తున్నాడనో, ఇది నా సేవ మాత్రమే' అని అనుకోవటం మొదలు పెడితే కర్మ ఏర్పడుతుంది.

సేవ చేసేటప్పుడు 'నేను చేస్తున్నాను' అనే భావనను విడనాడాలి. మనస్సు నిర్మలంగా ఉంచుకుని, దాని నిండా భగవంతుని నింపుకుని, చేసే సంకీర్తనయినా, సేవయినా, పూజయినా, ధ్యానమయినా, జపమయినా అది నిజమైన సేవ అవుతుంది. అది కర్మరాహిత్యం చేస్తుంది.

కళ్ళు మూసుకుని కూర్చున్నంత మాత్రాన అది ధ్యానం కాదు. నీ కళ్ళ ముందు భూత భవిష్యత్ వర్తమాన కాలాల రీల్స్ తిరుగుతున్నంత సేపూ లేక నిద్రలోకి జారుకుంటేనో అది ధ్యానం అనిపించుకోదు. నువ్వు గురుదేవుల ముందు కూర్చుని ధ్యానం చేసుకుంటూంటే నీ సర్వస్వం ఆయనకు నివేదన చెయ్యాలి. మనకన్నీ ఆ ప్రభువు యొక్క దయవలనే వచ్చాయి. సర్వేంద్రియాలు పనిచేసే శక్తి ఆయన ఇచ్చినదే. కనుక సర్వేంద్రియాలను భగవంతుని యందు నిలిపి ధ్యానం చెయ్యాలి.

కనులు మూసుకుని ఒక చోట కూర్చుని ధ్యానం చేయటమనేది ఒక శిక్షణ కోసరం. ఇది అలవడినప్పుడు బయట ప్రపంచంలో మనం చేసే ప్రతి పనీ ధ్యానమే అవుతుంది. భగవానుడు 'సంతుష్టః సతతమ్ యోగీ యతాత్మా దృఢ నిశ్చయః' అని భక్తియోగంలో చెప్పాడు.

మానవుడికి సంతృప్తి అనేది చాలా ముఖ్యం; యోగం అంటే కలయిక. భగవంతునితో కలిసి ఉండటం యోగం. 'యతాత్మా' అంటే ఇంద్రియాలను వెనకకి లాగుతూ, అంటే నియంత్రిస్తూ; దృఢనిశ్చయః అంటే నేను నా గురుదేవుడు ప్రసాదించిన లక్ష్యార్థాన్ని సాధించి తీరతాను అనే దృఢనిశ్చయాన్ని కలిగి వున్న సాధకుడు నాకు అత్యంత ప్రియుడని శెలవిచ్చి వున్నాడు గీతాచార్యుడు.

ఆశ్రమంలో వుంటూ ఎంతవరకు మనస్సుని అదుపులో పెట్టుకో గలుగుతున్నాము? బృందావనంలో కూర్చుని మనస్సుని ఎంత వరకు నియంత్రిస్తున్నాము? అని ఎవరికి వారే ప్రశ్నించుకోవాలి. 'నీ మనస్సు చేసే భగవదారాధనే ధ్యానం' అని చెప్పారు శ్రీ గురుదేవులు.

నీవు నిద్ర పోవాలనుకుంటున్నప్పుడు ఎన్నిసార్లు కాలింగ్‌బెల్ మ్రోగినా, ఎన్నిసార్లు ఫోన్ వచ్చినా లేవవు కదా? అలాగే ధ్యానం చేసే సమయంలో నీ మనస్సు ఎంత నిన్ను బయటకు లాగాలాని చూసినా, 'ఇది నా ప్రభువుకు కేటాయించబడిన సమయం. నా స్వామి మూర్తినే

చూడాలి; నా స్వామి వాక్కులనే వినాలి; మననం చేయాలి' అనే దృఢ నిశ్చయం కలిగి వుండాలి. 'లోకంబులు, లోకేశులు, లోకస్థుల'ను దాటి వెళ్లిపోవాలి. నా గురుదేవులు నాకు లక్ష్యార్థం ఇచ్చారు. అది సాధన చేసి తీరుతాను. నేను తప్పక తరిస్తాను' అనే విశ్వాసం దృఢంగా వుంటే చాలు. మనం స్వామివారి దివ్య సన్నిధిలో వున్నాము. మనకేమి భయం? అనుభూతి రాకేం చేస్తుంది? నీ మనస్సులోని ఆలోచనలతో నువ్వు భయపడుతున్నావు. 'నేను తరిస్తానో లేదో' అని భయం వద్దు. మనస్సు ఆ ప్రభువు దివ్య చరణారవిందముల యందే నిలిపి, సంకీర్తన, సేవ, ధ్యానము, పూజ, పారాయణ ...... ఇలా ఎన్నెన్నో సేవలు చేసుకోవడానికి మన పంచేంద్రియాలు, జ్ఞానేంద్రియాలు శుద్ధి కావటానికి పంచయజ్ఞ సహితమైన స్వామివారి దివ్య పుణ్యారాధన మహోత్సవాలు వస్తున్నాయి. అన్నింటిలోనూ మనం మనస్సు పెట్టి చేసిననాడు మనకు లోటేమున్నది? అట్టి గురుసేవలో తరించడానికి కావలసిన అఖండ భక్తి జ్ఞాన వైరాగ్యములను, ఆరోగ్యమును ప్రసాదించి భగవానుడు సర్వదా కాపాడు గాక! సుఖీభవ! సుఖీభవ!

**29-9-2018 హైదరాబాద్ శాఖ బృందావనంలో, శ్రీ కాళీగార్డెన్స్ ఆశ్రమ బాబూజీ గురుకులం విద్యార్థిని, విద్యార్థుల 'హైదరాబాద్ విజ్ఞాన సాంస్కృతిక విహారయాత్ర' సందర్భంగా.............**



# వీరభద్రుడు

- రమణ ప్రసాద్

చతుర్భుజుడు, త్రినేత్రుడు, జటాధారి, కుడివైపు ఒక చేతిలో కత్తి, ఇంకొక చేతిలో బాణం, ఎడమవైపున గాండీవము, గద ధరించి దంష్ట్రాకరాళవదనుడై భీకరంగా గర్జిస్తూ, భద్రకాళితో కూడివస్తున్న వీర భద్రుడిని ధ్యానిస్తున్నాను.

జగజ్జనని, బ్రహ్మపుత్రుడైన దక్షుడి కుమార్తె దాక్షాయినిగా అవతరించి శివుని కొరకు తపస్సు చేసి ఆయనను తన భర్తగా పొందింది. కైలాసంలో వారు సుఖంగా వున్నారు. ఇది దక్షుడికి నచ్చలేదు అంతేకాదు. ప్రయాగలో జరుగుతున్న యజ్ఞానికి శివుడు వెళ్ళినప్పుడు దేవతలందరూ లేచి నుంచుని స్వాగతం పలికారు. ఆ తరువాత దక్షుడు ప్రవేశిస్తే శివుడు తప్ప అక్కడ ఉన్న దేవతలందరూ నుంచున్నారు. తాను లేచి నుంచోవటం వల్ల అతనికి అశుభం జరుగుతుందని



భావించి శివుడు నుంచోలేదు. అది దక్షుడు అవమానంగా భావించాడు. దక్షుడు ఒక యాగాన్ని తలపెట్టి, శివుడిని అవమాన పరచాలనే ఉద్దేశ్యంతో, శివుడు తప్ప అందరినీ ఆహ్వానించాడు. దధీచి మహాముని ఇది మంచిదికాదని చెప్పినా వినలేదు.

సతీదేవికి ఈ సంగతి తెలిసి, పిలవకపోయినా కూడా తన తండ్రి చేస్తున్న యాగానికి వెళ్ళి భంగపడి అవమానం పాలై యజ్ఞకుండంలో దూకి ఆహుతి అయింది. తన భార్య సతి యజ్ఞగుండంలో ఆహుతి కావటం చూసి శివుడు తన శక్తితో వీరభద్రుడిని, భద్రకాళిని సృష్టించి దక్షుడు చేస్తున్న యాగాన్ని ధ్వంసం చేయమని పంపాడు. వీరభద్రుడు యాగంలో పాల్గొన్నవారిని చంపి, దక్షుడి తల నరికివేశాడు. అతని భీకరాకారానికి అందరూ భయపడిపోయారు. విష్ణువు వీరభద్రునితో తలపడ్డాడు. కాని లాభం లేకపోయింది. అప్పుడు దేవతలందరూ శివుడిని ప్రార్థించారు. దయాళు వైన శివుడు గొఱ్ఱె తలను అతికించి దక్షుడిని బ్రతికించాడు. దక్షుడి గర్వం అణిగి, శివ భక్తునిగా మారాడు. ఆ విధంగా శివ శక్తితో ఉద్భవించినవాడే వీర భద్రుడు.



# శ్రీ బాబు బృందావన ధామము - శ్రీ స్వామి నారాయణ్ అక్షర ధామము



(గత సంచిక తరువాయి)

ఏడేళ్ళు తీర్థాటన చేసి 1799లో 'లోజ్'(జూనాగఢ్, గుజరాత్) అనే ఊరిలో ముక్తానంద స్వామిని కలిశాడు. ఆయనకంటే నీలకంఠ్ 22 ఏళ్ళు వయస్సులోచిన్న. రామానందస్వామి వారి ముఖ్యశిష్యులు. ఆయన నీలకంఠ్ అడిగిన అయిదు ప్రశ్నలకు సంతృప్తికరమైన సమాధానాలు ఇచ్చారు. నీలకంఠ్ అక్కడే ఉండి శ్రీరామానందులవారిని కలవటానికి నిశ్చయించుకున్నాడు. వారి ఆశ్రమంలో సేవ చేశాడు. మానవుని ఉనికి, పంచ తత్వాల వివరణ, జీవుడు మరణించిన తరువాత ఎక్కడికి వెళతాడు? అనే విషయాల పట్ల నీలకంఠునికి ఉన్న అవగాహన రామానంద స్వామి వారి శిష్యులను ఎంతో ఆకట్టుకుంది.

రామానంద స్వామి వారు వచ్చి నీలకంఠునికి సన్యాస దీక్ష ఇచ్చి(20.10.1800) 'సహజానంద స్వామి' అని నామకరణం చేశారు. 21వ ఏట తన ఉద్ధవ సాంప్రదాయ బద్ధమైన ఆశ్రమానికి అధిపతిగా నియమించారు. ఇది జరిగిన సంవత్సరానికి శ్రీ రామానందులవారు భౌతికకాయాన్ని విడిచారు. శ్రీ రామానందులవారి అంతిమ సంస్కారం జరిగిన 14వ రోజున 'ఫనేని' అనే ఊరిలో శిష్యులనందరిని చేరదీసి, వారికి 'స్వామినారాయణ' మంత్రాన్ని ఉపదేశించారు. దానిని అనుష్టానం చేసిన శిష్యులు అనేక దివ్యానుభూతులను పొందారు. ఈ మంత్రం దేశమంతటా వ్యాపించింది. ఆ మంత్రశక్తి దేశం నలుమూలలా ప్రవహించింది. సహజానంద స్వామి అప్పటినుండి 'భగవాన్ స్వామి నారాయణ్'గా పిలువబడ్డారు. ఈ మంత్రాన్ని విన్నవారు, అన్నవారు, దీనిని విచారణ చేసినవారు ఆధ్యాత్మిక సాధనలో పరాకాష్ఠ స్థితి అయిన సమాధి స్థితిని పొందారు వారి దివ్యానుగ్రహంచేత పొందిన అనుభూతులను 'కృపా సమాధి' అని అంటారు. ఈ విధంగా ది.31-1-1801 ఉద్ధవ సాంప్రదాయాన్ని స్థాపించారు. వైష్ణవమత పరమైన ఈ సంస్థ అత్యున్నతమైన హిందూమతానికి చెందినది. భక్తి ద్వారా మోక్షాన్ని పొందే మార్గాన్ని ప్రతిపాదిస్తుంది. ఇది ధర్మ, జ్ఞాన, వైరాగ్యాల ద్వారా భగవంతుని ఎడల భక్తిని పెంపొందించుకుని మోక్షపదాన్ని చేరే మార్గము.

అన్ని మతాలవారు, బుద్ధజీవులు, అన్ని ప్రాంతాలనుండి తరలి వచ్చి, భగవాన్ స్వామి నారాయణ్ సాంప్రదాయంలో చేరారు. ఎందరో పండితులు, సంగీత విద్వాంసులు, ముముక్షువులు వచ్చి దీక్షా స్వీకారం చేశారు. భగవాన్ స్వామినారాయణ్ వారిని తమ ఆరాధ్య దైవంగా స్వీకరించారు. అది 'స్వామి నారాయణ్' ఉద్యమంగా రూపు దిద్దుకొంది. దీనికి నియమావళులు, ఆధ్యాత్మిక తత్త్వ వివరణలు సిద్ధి పొందిన గురువులద్వారా చేర్చబడినవి.

49వ ఏట భగవాన్ స్వామి నారాయణ్ నెలకొల్పిన ఉద్యమాన్ని రూపు దిద్ది దివ్యపథానికి చేరుకొన్నారు. 20 లక్షలమంది వారి దివ్యానుగ్రహాన్ని పొందారు. వారి దివ్యత్వాన్ని శ్లాఘించారు. 6 దివ్య మందిరాలు, అనేక ఆధ్యాత్మిక గ్రంథాలు వెలిశాయి. స్వామి నారాయణ్ వారు గుణాతీతానంద స్వామివారిని అధిపతిగా నియమించారు. స్వామి నారాయణ్ సాంప్రదాయాన్ని సుస్థిరం చేసి 1-6-1830 తమ భౌతిక కాయాన్ని విడిచారు. వారి భౌతిక కాయానికి గఢాడ్‌లో అంత్య క్రియలు జరిపారు. సత్సంగ సమావేశాలలో స్వామి వారికి శిష్యుల మధ్య జరిగిన సంభాషణలను 'వాచామృతం' అంటారు. 8-2-1826లో తమ వాచామృతంలో ఈ విధంగా స్వామివారు తెలిపారు: 'మానవజన్మ ధరించి వచ్చి భగవత్ప్రాప్తి పొందిన గురువును ఆశ్రయించినవాడే నిజమైన భక్తుడు. ఆయనే గుణాతీతానందస్వామి."నేను, గుణాతీతానంద వేరు కాదు" అన్నారు. నన్ను అనుసరించిన వారందరు గుణాతీతానంద స్వామిని ఆశ్రయించండి. వారి అనంతరం భగత్‌జీ మహరాజ్, శాస్త్రీజీ మహరాజ్, యోగీజీ మహరాజ్, ప్రస్తుతం ప్రముఖ్ స్వామి మహరాజ్ వారసత్వంగా వచ్చిన గురువులు.

భగవాన్ స్వామి నారాయణుడే 'పురుషోత్తముడు'. వారే 'అక్షర పరబ్రహ్మ' వారి ధామమే అక్షర ధామం. వారి పూర్ణ కళలతో ప్రకాశిస్తున్నవారే గుణాతీతానంద స్వామి. వారికి భగవాన్ స్వామి నారాయణ్ వారికి భేదం లేదు. ప్రతి గురువు అక్షర పరబ్రహ్మ స్వరూపమే. స్వామి నారాయణ్ ఇలా ఆదేశించారు,'గుణాతీతుడు నా ప్రియభక్తుడు .ప్రతి సంవత్సరం ఒక నెల 'జూనాగఢ్'కి రండి. గుణాతీతుని దివ్యానుగ్రహానికి పాత్రులు కండి. భగవంతుని దివ్యధామాన్ని చేరుకొండి. మోక్ష ప్రాప్తిని పొందండి.'

-సశేషం

# హృదయమె శివమందిరమ్

(కార్తీక గురుపూర్ణిమ 3-11-2017 న శ్రీ దండి నిర్మలానంద స్వామివారిచ్చిన సందేశం. సేకరణ డా॥ స్వర్ణ)

మన హృదయమె శివమందిరమని తెలుసుకోవాలి. ఈ మందిరాన్ని ఎవరు నిర్మించారంటే, భగవంతుడే నిర్మించాడు. అందులోకి ఎవరు ప్రవేశిస్తారు? జంతువులా? మానవులా? కాదు కాదు. భగవంతుడు తానే ప్రవేశిస్తాడు. కాశీ, శ్రీశైలంలోని శివలింగాలను స్వయంభూ లింగాలు అంటారు. ఈ దేహమనే దేవాలయంలోని గర్భగుడి మన హృదయం. అందులో వున్న శివుడు స్వయంభూ. ఆ స్వరూపం నిరావయవం అంటే అవయవాలు లేనిది. షడ్భావ వికారాలు లేనిది. అందుకే అది ఆత్మస్వరూపం. మంగళకరమైనది శివస్వరూపం. సర్వ ప్రకృతి కూడా చివరికి లయమయ్యేది అక్కడే.

చెట్టు మొదలుకి (క్రింద) నీరుపోస్తే, చెట్టు పైకి ఎదుగుతుంది. శివుడికి ఎన్ని అభిషేకాలు చేసినా, అవి క్రిందకే పారుతాయి. అవేవీ ఆయనకు అంటవు. ఎందుకంటే ఆయనకు అవయవాలు లేవు కనుక. అయితే ఆ శివుడే ఒక గురురూపం ధరించి చెప్పకున్న ఎవరికి తెలియును ఆరారు తత్వాల కవ్వల నున్న తత్వం? ఆ తత్వాన్ని అధికారి అయిన శిష్యుడికి ఇంటికి వచ్చి మరీ చెప్తాడాయన!

'నాలోనే ఉన్న శివుడిని దర్శించడానికి యాత్రలు చేయాలా? ధ్యానాలు చేయాలా?' అని అడుగుతారు. భగవంతుడు యాత్రలకీ, సాధనకీ అందేవాడు కాడని తెలిసేంతవరకూ యాత్రలు చేయాలన్నారు శ్రీ ఆదిశంకరులు. శ్రవణం ఎలా చేయాలో తెలిసికొని చేయమన్నారు. ధ్యానం అంటే మనస్సుని నిర్విషయం చేసుకోవటమే. నీ మనస్సు ఏకాగ్రత కోసం భ్రూమధ్యంలోగాని, హృదయస్థాన మందుగానీ, నాసికాగ్రమందు గానీ నీ దృష్టిని నిలపాలి.

నీ హృదయమందే మంగళస్వరూపుడైన శివుడున్నాడు. అది జ్యోతి స్వరూపం. విగ్రహాలు పట్టుకుని, పట్టుకుని, నిరాకారానికి ఎగ బ్రాకాలి. రాగద్వేషాలకు స్థానం ఇవ్వకూడదు. అవి 'వీడెవడో మన స్థానాన్ని మించి పోవాలని చూస్తున్నాడు. కనుక వీడిని మనం అడ్డుకోవాలి' అని

రాగద్వేషాలు నీ పై ముట్టడి చేస్తాయి. కానీ నీవు నిరాశా నిస్పృహలకు లోనై చతికిల పడవద్దు. నీ ప్రయత్నం నువ్వు చెయ్యి. భగవంతుడు నీలో వున్నాడు అనే ధైర్యంతో నువ్వు వాటిని ఎదుర్కో. జయం నీదే అవుతుంది. రాగద్వేషాలకు మన హృదయంలో స్థానమిస్తే అక్కడ శివుడుండడు. ఆయన ఎక్కడుంటే హాయిగా వుంటాడో, అలాగ నీ హృదయాన్ని తెల్లగా, చల్లగా వుంచుకో. రాగద్వేషాలనే కఠినత్వం లేకుండా చేసుకో. ఇంద్రియాలని ప్రపంచం వైపు పంపించి వాటిని మలినం చేయకు.

పూర్వం యుద్ధం చేసేటప్పుడు కొన్ని ధర్మాలు పాటించేవారు. సూర్యాస్తమయం తరువాత, సూర్యోదయానికి ముందు యుద్ధం చేయటానికి వీలులేదు. ఎందుకంటే ఆ టైమ్‌లో సంధ్యావందనం ఆచరించాలి కనుక. ఎదుటివాడు తెల్లజెండా చూపెడితే, అది శాంతి సంకేతమన్నమాట. ఇక వాడిపై దాడి చేయకూడదు. మన హృదయ క్షేత్రంలో జరిగే కురుక్షేత్ర యుద్ధంలో, మనస్సు, బుద్ధి, చిత్తము, అహంకారము అనే నాలుగు తెల్లగుఱ్ఱాలున్నాయి. మనస్సులో సత్సంకల్పం, సద్విచారణ, చిత్తంతో విన్న గురుబోధను మననం చేయాలి. చిత్తంతో సర్వేశ్వరుణ్ణే చింతన చేయాలి. బుద్ధి నిస్స్వార్థంగా గురుసేవలో వుండాలి. ఇక అహంకారాన్ని భగవదున్ముఖంగా చేస్తే దానికిక ఉనికేది?

నీ హృదయాన్ని కామమందిరం చేసుకుంటున్నావు. కాముడున్న చోట రాముడుండడు. కనుక దానిని భగవన్మందిరంగా చేసుకో. గురు కృపని సాధించు. నీకు సాధ్యం కానిదేదీ వుండదు. నీలోనే వున్న శివుడిని గుర్తించు. వచ్చిన మానవ జన్మను సార్థకం చేసుకో.

హరిః ఓం తత్సత్! హర నమః పార్వతీపతయే హరహర మహాదేవ!!

**శ్రీదేవీ శరన్నవరాత్రి మహోత్సవములలో**

**10-10-2018 నుండి 20-10-2018 వరకు జరిగిన**

**శ్రీ లలితా సహస్ర కోటి నామ పారాయణ**

**1 కోటి 62 లక్షల 35 వేలు**

## శుభాభినందనలతో ...



INDIGENEOUS anadig MAKE
CAKT-02, CAKT-05, CAKT-06 & TAK-011-03
ENGINE ROOM INSTRUMENTATION FOR EKM SUBMARINE
INDIGENOUS INSTRUMENTS FITTED ON
• INS SINDHUKESRI
• INS SINDHUGHOSH
• INS SINDHUSHSTRA
• INS SINDHURAJ
• INS SINDHUKIRTI
• INS SINDHUVIR
• INS SINDHUVIJAY
anadig systems

# వార్తా లహరి

సెప్టెంబర్ 2018

02 ఆదివారం - శ్రీ కృష్ణ జన్మాష్టమి - త్రయాహ్నిక దీక్ష- శ్రీ రాధా కృష్ణుల సహస్ర నామ పూజ - భక్త సమారాధన జరిగాయి. రాత్రి 7 గం.లకు శ్రీ సద్గురు పాద పూజ జరిగింది.

03 సోమవారం - ఉదయం 11 గం. లకు సామూహిక శ్రీరాధా కృష్ణ పూజలు, భక్త సమారాధన.

04 మంగళవారం - ఉదయం 6 గం.లకు ఏకాహం - సంకీర్తన ప్రారంభం, 11గం.లకు శ్రీ సద్గురు పాద పూజ; భక్త సమారాధన; రాత్రి 7 గం.30ని॥లకు ఉట్టి కొట్టుట కార్యక్రమాలు జరిగాయి.

05 బుధవారం - శ్రీ గురుదశమి ఉదయం - ఏకాహం విరమణ; సత్సంగం, 11గం.లకు శ్రీ సద్గురు పాద పూజ జరిగింది.

06 గురువారం నుండి 12 బుధవారం వరకు మౌన ధ్యాన సప్తాహ శిబిరం నిర్వహించారు.

13 గురువారం - శ్రీ వినాయక చవితి - ఉదయం 5 గం. 30 నిలకు శ్రీ సద్గురు పాదపూజ; 11 గం.లకు సామూహిక విఘ్నేశ్వర పూజలు; భక్త సమారాధన జరిగాయి.

17 సోమవారం నుండి 23 వరకు శ్రీ కాళీవనాశ్రమ హైదరాబాద్ బ్రాంచిలో సత్సంగ సమావేశములు; 21 శుక్రవారం - సామూహిక కుంకుమ పూజలు; 23 ఆదివారం - సామూహిక శ్రీ సద్గురు పాద పూజలు జరిగాయి.

25 మంగళవారం - భాద్రపద పూర్ణిమ - ఎస్.హెచ్.కె.వి.పి బాబు ట్రస్ట్ హాస్పిటల్ వారిచే శ్రీ సద్గురు పాద పూజ; అర్థ చాతుర్మాస దీక్షా విరమణ జరిగింది.

26 బుధవారం శ్రీ మాతాజీ ఆనంద్ (గుజరాత్) ప్రయాణం; 27 - గురువారం శ్రీ సద్గురు పాద పూజ నిర్వహించారు.

# యోగిరాజ్ వామనరావు గులవాణి మహరాజ్

- మురళి

పరమపూజ్య శ్రీ యోగిరాజ్ వామనరావు గులవాణి మహరాజ్ వారు 23-12-1886 న కొల్హాపూర్ జిల్లా కుదుర్తి గ్రామంలో జన్మించారు. వారి గృహంలో జరిగే నిరంతర దైవచింతన, భజనలు, వేదపఠనము, అతిథిసేవ, మహాత్ములతో, భగవద్భక్తులతో సత్సంగ సమావేశములు, తండ్రి దత్తంభట్టు యొక్క ప్రతిఫలాపేక్ష రహిత వైరాగ్య జీవితం, తల్లి ఉమాబాయి యొక్క విశ్వాసపూరిత దత్తాత్రేయ ఆరాధన వారి బాల్యజీవితం మీద ఎంతో ప్రభావాన్ని చూపాయి. తల్లిదండ్రుల యొక్క తీవ్ర తపస్సు, ఎన్నో జన్మల సుకృతం వలన అత్యంత ప్రతిభావంతుడై పరమయోగ విజ్ఞానంతో వామనరావు తమ జీవితాన్ని చరితార్థం చేసుకున్నారు.

తల్లిదండ్రులు వీరిని ఏదైనా ఉద్యోగంలో పెట్టి, వివాహం చేసి, సంసారంలో పెట్టాలని చూశారు. కాని దైవప్రేరణ వీరిని మానవాళి శ్రేయస్సు కొరకు, నిజ సాధకుల నిర్దేశకుడిగా నిలబెట్టింది. 1907వ సం॥లో తాను స్వయంగా చిత్రీకరించిన శ్రీ దత్తాత్రేయ స్వామివారి చిత్రపటంలో శ్రీ దత్త నిర్గుణమాలా స్తోత్రాన్ని ఒక పూలదండగా చిత్రీకరించి, పరమహంస పరివ్రాజకాచార్య శ్రీ వాసుదేవానంద సరస్వతి స్వామి వారికి సమర్పించగా, వారు వామనరావుగారికి ఒక రక్షాకంకణాన్ని ఇచ్చి దీవించారు. స్వామి వారివద్ద చాతుర్మాస దీక్షాకాలంలో సేవ చేసుకుని, వారి అనుగ్రహానికి పాత్రులయ్యారు.

వీరు పూనా ప్రాంతంలో చిత్రలేఖన ఉపాధ్యాయుడుగా పనిచేస్తూ ఖాళీ సమయాలలో గురుచరిత్ర పారాయణ, అత్యంత భక్తిశ్రద్ధలతో యోగాభ్యాసములతో ధ్యాన సమాధులలో మునిగి వుండేవారు. హొషంగాబాద్‌లో వున్న గురుబంధువు శ్రీ పరమహంస పరివ్రాజకాచార్య శ్రీ లోకతీర్థ స్వామిని ఆశ్రయించి, సేవించి 'శక్తిపాతము' అను యోగక్రియను పొందారు.

వారు భక్తులకు ఇచ్చిన సందేశం "ఈ సృష్టి అంతా జ్ఞానంతో నిండి వున్నది. పరిపూర్ణ సంతృప్తి చెందిన మనస్సే యోగము. భారత దేశంలో ఎందరో యోగులు తమ తీవ్ర సాధన ద్వారా ముక్తిమార్గాన్ని చేరే మార్గాన్ని సాధనాపరులకు అందిస్తున్నారు.

శ్రీ గురుదేవుల మార్గదర్శకత్వం, అనుగ్రహంతోనే మీ వామన రావు దివ్యానుభూతులను పొంది, మీ ప్రేమకు పాత్రుడయ్యాడు. ప్రతి సాధకుడు తమ గురుదేవులను ఆశ్రయించి, వారి అనుగ్రహాన్ని పొంది, వారు నిర్దేశించిన ఉపాసన మార్గాన్ని తీవ్ర తపస్సుతో, అవిశ్రాంతంగా, గమ్యం చేరేంత వరకు సాధన చెయ్యాలి.

గురుదేవుల యందు, చేసే సాధన యందు పరిపూర్ణ విశ్వాసం ఉండాలి. ఫలితం పొందేవరకు విశ్రమించకూడదు. మీరందరూ చేసే సాధన మీ అంతరంగాన్ని శుద్ధ పరుస్తుంది. మీకే కాకుండా సమస్త మానవాళికి, భారతదేశానికి ఉన్నతి కలుగుతుందని నమ్ముతున్నాను. దానివలన దేశరక్షణకు, మానవాళి రక్షణకు కావలసిన బలం చేకూరుతుంది. గురుపరమాత్మ ఆదేశాలను అనుసరించి, తీవ్ర సాధన కొనసాగించే సత్యవ్రతులందరకూ జగద్రక్షకుని ఆశీర్వచనాలు, అంతిమ శాంతి లభించుగాక! అని ప్రార్థిస్తున్నాను."

***‘నేను సమస్తమూ సన్యసించాను’ అని అనుకొనే వానికంటే, తన ఐహిక కర్మలు నిర్వహిస్తూనే, ‘నేను ఇది చేస్తున్నాను, నేను కర్తను’ అని అనుకొనివాడు గొప్పవాడు.***

***‘నేను సన్యాసిని’ అనుకొనే సన్యాసి నిజమైన సన్యాసి కానేరడు. ‘నేను గృహస్థును’ అని అనుకొని గృహస్థు నిజముగా సన్యాసి.***

- శ్రీ కాళీ ప్రసాద బాబూజీ

# స్వచ్ఛ భారత్

- సుషమ్మా ప్రసాద

'స్వచ్ఛ భారత్' అనగానే, నాకు స్ఫురించింది సద్గురుదేవులు శ్రీ కాళీప్రసాద్ బాబూజీ వారి ప్రబోధాలలో అందజేసిన ఆణిముత్యాలు గురుమహరాజ్‌వారి ప్రవచనాలలో స్వచ్ఛత, లేక పరిశుభ్రత రెండు రకాలుగా వుంటుందన్నారు. ఆధ్యాత్మిక సంపదకు పుట్టినిల్లు అయిన భారత దేశము పురోగమించాలంటే, ఆదర్శప్రాయంగా వర్థిల్లాలంటే స్వచ్ఛత అన్నది అత్యంతావశ్యకమైనది. సంఘము, దేశము సంస్కరింపబడాలంటే ముందు వ్యక్తి సంస్కరింపబడాలి. ఎందుకంటే సంఘమన్నా, దేశమన్నా వ్యక్తుల సమూహమే.

అమృతబిందూపనిషత్‌లో మనకు 'మనోహి ద్వివిధం ప్రోక్తం శుద్ధంచాఽశుద్ధమేవచ అశుద్ధం కామ సంకల్పం, శుద్ధం కామ వివర్జితమ్' అని ప్రబోధించారు. అంటే మనస్సు శుద్ధ మనస్సు, అశుద్ధ మనస్సు అని రెండు రకములుగా విభజించబడినది. కామ సంకల్పములు, కోరికలతో నిండి వున్నది అశుద్ధమనస్సు. కామ వివర్జితమైనది శుద్ధ మనస్సు.

శుద్ధమనస్సు గలవారు స్వార్థ పూరితమైన ఆలోచనలకు, ఆచరణకు స్వస్తి చెప్పి, నిస్వార్థమైన మనసుతో సంఘసేవ చేస్తూ, దేశాభ్యుదయమునకు దోహదం చేసినవారవుతారు' అని శ్రీసద్గురుమూర్తి ప్రబోధించారు.

స్వచ్ఛత అనేది రెండు రకాలు. బాహ్య స్వచ్ఛత, ఆంతరంగిక స్వచ్ఛత. మన దేశ నేతలు, ప్రజానాయకులెక్కువగా కృషి చేసేది బాహ్య స్వచ్ఛత కోసం. అంటే మనం వుండే గృహాలు, పరిసరాలు, జన సందోహంతో వుండే ప్రదేశాలు పరిశుభ్రంగా వుంచాలనేది వారి ఆశయము. అందుకనే మనకు వార పత్రికలలో, ప్రసార సాధనాలలో దేశ నేతలు, ప్రజా ప్రతినిధులు చీపుర్లు పట్టుకొని, రోడ్ల మీద రద్దీ ప్రదేశాలను శుద్ధం చేసే ఫొటోలను చూస్తున్నాము. ఇది బాహ్యశుభ్రతకు చేసే కృషిమాత్రమే. ఇంగ్లీషులో'**A SOUND MIND IN A SOUND BODY**' అనే నానుడి వున్నది. అంటే ఆరోగ్యవంతమైన దేహము, ఆరోగ్యవంతమైన మనసుకు దోహదం చేస్తుంది.

బాబూజీ మహరాజ్ ఎప్పుడూ బాహ్య శుభ్రతను నిరసించ లేదు. కాని బాహ్య శుభ్రత ఒక్కటే మానవునికి పరిపక్వతను, పరిపూర్ణతను సిద్ధింపజేయలేదని నొక్కి వక్కాణించారు. బాహ్య స్వచ్ఛత, ఆంతరంగిక పవిత్రతకు దోహదం చేసేటట్లు మలచుకోవాలి. లేకుంటే దేశప్రగతి కూడా ఏకోన్ముఖంగా వుంటుందిగాని, సంపూర్ణ ప్రగతి కాదు.

'దేశమంటే మట్టికాదురా, దేశమంటే మనుషులే' అన్న సత్యమును గ్రహించి, ప్రతివ్యక్తి దేశానికి తన వంతు సేవ చేయాలి. దేశానికి సేవ చేయటమంటే ప్రతివ్యక్తి తన్ను తాను సంస్కరించుకుని, పవిత్రమైన మనస్సుతో, పవిత్ర వాతావరణాన్ని సృజించుకోవాలి.

బాబూజీ మహరాజ్‌వారు స్వచ్ఛత అంటే, నిష్కళంకంగా, లోప రహితంగా వుండాలంటారు. దానికి ఉదాహరణగా ఒక తెల్లని కాగితంపై ఒక చిన్న సిరాచుక్క పడినా, అది స్వచ్ఛమైన తెల్లకాగితం అనిపించు కోదు. అలాగే మన మనస్సులో ఒక అవాంఛనీయమైన సంకల్పము లేక కోరిక కలిగినా, అది శుద్ధ మనస్సు కానేరదు.

పూజ్యశ్రీ బాబూజీ 'ఏ విధంగా స్వచ్ఛతను సాధించాలనే సందేహం మీలో కలుగవచ్చు' అన్నారు. అకుంఠిత భక్తి శ్రద్ధలతో గురుచరణ కమలములను ఆశ్రయిస్తే స్వామి పరిపూర్ణానుగ్రహమనే అగ్నిలో అశుద్ధ సంకల్పములు, కోరికలనేవి దూదిపింజలా దగ్ధమైపోతాయి. స్వచ్ఛమైన మనస్సులో స్వార్థానికి అవకాశం లేదు. అట్టివారు నిస్వార్థంగా, నిష్కళంకమైన సంఘ సేవ చేస్తారు. అలా భగవన్నామ (సద్గురు) స్మరణ, సేవతో పునీతమైన వారికెవరి పట్ల ద్వేషముగాని, అసూయగాని వుండదు. అందరినీ సమత్వ దృష్టితో చూసే స్థితికి ఎదుగుతారు.

సద్గురుదేవులు క్రమశిక్షణకు అత్యంత ప్రాముఖ్యతనిస్తారు. క్రమశిక్షణా రహితమైన దేశం అస్తవ్యస్త మవుతుంది. సుశిక్షితులై, నిస్వార్థమైన సేవ చేసే పౌరులే స్వచ్ఛభారతావనికి పునాదిరాళ్లవంటివారు. తల్లిదండ్రులు సంస్కారవంతులైతే వారు తమ బిడ్డలను ఉత్తమ సంస్కృతికి వారసులుగా రూపొందిస్తారు. అలాగే దేశ నేతలు, దేశాభివృద్ధికి అంకితమై నిస్వార్థమైన ప్రేమతో, సేవతో, ప్రజా ప్రగతికి దోహదం చేస్తే,

దేశాభ్యుదయమును నిస్సందేహంగా సాధిస్తారు. వ్యక్తిగతంగా ప్రతిఒక్కరూ ప్రక్షాళన చేసుకుంటే దేశమంతా ప్రక్షాళన మవుతుంది.

ఎలా మనం నవరాత్రి మహోత్సవములకు, పండుగలకు, మన గృహాలను, పరిసరాలను దుమ్ము, ధూళి, బూజు తొలగించి, అద్దంలా స్వచ్ఛంగా ఉండేటట్లు కృషిచేస్తామో అలాగే ఈ దేహమనే గృహాన్ని, హృదయ క్షేత్రాన్ని భక్తి విశ్వాసములనే కుంచెతో వున్న బూజుకట్టితో సోమరితనం లేకుండా దులిపితే, హృదయ క్షేత్రాలను అంటిపెట్టుకున్న రాగద్వేషాలు, అహంకారమమకారములనే బూజు, అరిషడ్వర్గమనే ధూళి దూసరము అంతర్ధానమయి స్వచ్ఛతకు, పరిశుభ్రతలకు ప్రతీకగా ప్రకాశిస్తాడు మానవుడు.

కామక్రోధలోభమోహ మదమాత్సర్యములనే అరిషడ్వర్గమును భక్తి, అంకిత భావము, వైరాగ్యము, తీవ్రమైన పట్టుదల, క్రమశిక్షణ, నిర్ణయ బుద్ధి అనే సాధనాయుధాలతో రహితం చేసుకుంటే దివ్యత్వమును తప్పక సాధిస్తాము. అప్పుడు ప్రజలంతా నిర్మలత్వము, నిస్వార్థమనే కిరణాలతో ఉషోదయమై కాంతినిలయము, శాంతినిలయముగా భారతావని భాసిల్లుతుంది. అదే నిజమైన 'స్వచ్ఛ భారత్'. అలాంటి స్వచ్ఛభారత్‌ని సాధించడానికి ప్రతి భారతీయుడు అంకిత భావముతో నిస్వార్థముతో సేవ చేయాలని సద్గురుదేవులు బాబూజీ ప్రబోధించారు. కనుక మహనీయుల ఆశీస్సులతో ఆదర్శప్రాయమైన స్వచ్ఛభారత్ ప్రభవించి భారతీయ పౌరులు పవిత్ర పౌరులుగా భారతదేశపు బహుముఖ పురోభివృద్ధికి కృషిచేస్తారని ఆశిద్దాము.

> రాగద్వేషాదులతో నిండిన ఈ ప్రపంచము స్వప్నతుల్యము.
> అజ్ఞానిగా ఉన్నంతకాలమూ అది
> సత్యంగా తోస్తుంది.
> జ్ఞానోదయం కాగానే ప్రపంచము
> అసత్యమవుతుంది.
> \- శ్రీ ఆదిశంకరులు.

# హైదరాబాదు శాఖలో కార్యక్రమాలు

**నవంబర్ 2018**

02 శుక్రవారం - శ్రీ గురుదశమి, సాయంత్రం 5-30ని॥ సత్సంగం, శ్రీ సద్గురు పాద పూజ, భక్తసమారాధన.

06 మంగళవారం - నరక చతుర్దశి, సాయంత్రం 5-30ని॥ శ్రీసద్గురుపాదపూజ, సత్సంగం, భక్తసమారాధన.

07 బుధవారం - దీపావళి - ఉదయం 11 గం॥లకు శ్రీసద్గురుపాదపూజ, భక్తసమారాధన.

11 ఆదివారం - నాగుల చవితి, ఉదయం 11గం.లకు సత్సంగం, శ్రీసద్గురు పాదపూజ, భక్తసమారాధన.

19 సోమవారం - చిలుక ఏకాదశి - సాయంత్రం 5-30ని॥ సత్సంగం, శ్రీసద్గురు పాదపూజ, భక్తసమారాధన.

20 మంగళవారం - క్షీరాబ్ధి ద్వాదశి - సాయంత్రం 5-30ని॥ సత్సంగం, శ్రీసద్గురు పాదపూజ, భక్తసమారాధన.

23 శుక్రవారం - గురుపూర్ణిమ, గురునానక్ జయంతి, సాయంత్రం 5-30ని॥ శ్రీసద్గురు పాదపూజ, సత్సంగం, భక్తసమారాధన.

26 సోమవారం - శ్రీ గురుదేవుల వార్షిక ఆరాధన ప్రారంభం. సాయంత్రం 5-30ని॥ శ్రీ సద్గురు పాద పూజ, భక్తసమారాధన.

**డిసెంబర్ 2018**

02 ఆదివారం - శ్రీగురుదశమి- ఉదయం 11గం. సత్సంగం, శ్రీ సద్గురు పాద పూజ, భక్తసమారాధన.

03 సోమవారం - శ్రీసద్గురుదేవులు స్వస్వరూపలయం పొందిన రోజు - సాయంత్రం 5-30ని॥ సత్సంగం, శ్రీ సద్గురు పాద పూజ, భక్తసమారాధన.

13 గురువారం - సుబ్రహ్మణ్య షష్ఠి - సాయంత్రం 5-30ని॥ సత్సంగం, శ్రీసద్గురుపాదపూజ, భక్తసమారాధన.

18 బుధవారం - ముక్కోటి ఏకాదశి, గీతా జయంతి, సాయంత్రం 5గం॥30నిలకు సత్సంగం, శ్రీ సద్గురు పాద పూజ, భక్త సమారాధన.

22శనివారం - పూర్ణిమ - సాయంత్రం 5-30ని॥ శ్రీ సద్గురు పాద పూజ, సత్సంగం, భక్త సమారాధన.

25 మంగళవారం - క్రిస్మస్ - ఉదయం 11 గం॥లకు, సత్సంగం, శ్రీసద్గురు పాదపూజ, భక్తసమారాధన.

31 సోమవారం- శ్రీగురుదశమి. సాయంత్రం 5గం॥ల30నిలకు,సత్సంగం, శ్రీ సద్గురు పాద పూజ, భక్త సమారాధన.

# శ్రీలక్ష్మీదేవి

- పరాశర ప్రసాద్

(శ్రీదేవీ భాగవతం ఆధారంగా)

శ్రీ నారదమహర్షి శ్రీలక్ష్మీదేవి ఆవిర్భావం గురించి ప్రశ్నించిన కారణంగా శ్రీమన్నారాయణమూర్తి వివరిస్తూ , సృష్టికి పూర్వం శ్రీకృష్ణ పరమాత్ముని ఎడమ భాగం నుండి లక్ష్మీదేవి ఆవిర్భవించినది అని చెప్పి, ఆమె పరమ ప్రేమమూర్తి. అందాలరాశి. ఆమె మల్లెచెట్ల వనంలో సంచరించేది. చూపులతోనే ప్రేమని అందించేది. ఆమె ఈశ్వరుని ఆజ్ఞమేరకు రెండు రూపములు కలదిగా అయినది. కుడివైపు రూపం రాధగా, ఎడమవైపు రూపం లక్ష్మిగా రూపొందటం జరిగింది.

రాధ రెండు భుజములు గల శ్రీకృష్ణరూపాన్ని వరించింది. విషయాన్ని గ్రహించిన కృష్ణపరమాత్ముడు లక్ష్మీదేవికి నిరాశ కలుగకుండా తాను కూడా రెండు రూపములు ధరించాడు. కుడి భాగము రెండు భుజములు గల శ్రీకృష్ణునిగను, ఎడమ భాగము నాలుగు భుజములు గల శ్రీమహావిష్ణువుగను అవతరించాడు. శ్రీకృష్ణ పరమాత్మ లక్ష్మీదేవిని చతుర్భుజములుగల శ్రీమహావిష్ణువు చెంతకు చేర్చాడు. ఈ చరాచర జగత్తు అంతా కూడా శ్రీ లక్ష్మీదేవి చల్లని చూపులచేతనే ప్రకాశిస్తున్నది.

శ్రీకృష్ణుడు రాధా రమణుడు. శ్రీవిష్ణువు లక్ష్మీరమణుడు. శ్రీ రాధ గోపికలతో కొలువై వుండుట, శ్రీలక్ష్మీ వైకుంఠమును చేరుట తరువాత జరిగిన పరిణామాలుగా గుర్తించాలి. శ్రీ లక్ష్మీదేవి సకల సౌభాగ్యాలకు అధిపతి. స్వర్గలోకమునందు సౌభాగ్యలక్ష్మిగా, పాతాళమందు రాజ్యలక్ష్మిగా, గృహస్థుల ఇండ్లలో గృహలక్ష్మిగా, గోమాతలలో సురభిగా విరాజిల్లే విషయం మనకందరికి తెలిసినదే. చంద్రుని యందు లక్ష్మి శోభా రూపిణి, సూర్యుని యందు లక్ష్మి ప్రభా రూపిణి సృష్టిలో ఏ వస్తువునందైనా అందచందాలకు మూలము లక్ష్మీదేవి అని గ్రహించాలి. ఆవిడ సకలైశ్వర్య సంపదలకు ప్రతిరూపము. త్రిమూర్తులైన బ్రహ్మ విష్ణు మహేశ్వరులు సైతము ఈ లక్ష్మీదేవిని పూజించటం జరిగింది.

శ్రీలక్ష్మీదేవి ఆవిర్భావ చరిత్రను విన్న శ్రీ నారదమహర్షి శ్రీమన్నారాయణుని ప్రశ్నిస్తూ 'లక్ష్మీదేవికి క్షీరసముద్రరాజతనయ అనే పేరు ఎలా వచ్చింది?' అన్నాడు. నారాయణుడు ఆ విషయాన్ని వివరిస్తూ

పూర్వం దూర్వాసమహర్షి వైకుంఠం నుండి కైలాసం వెడుతున్న సమయంలో ఇంద్రుడు ఆయనకు నమస్కరించి, ఆయన ఆశీస్సుల కోసం ఎదురుచూసిన సమయంలో దూర్వాసమహర్షి శ్రీవిష్ణువు తనకు ఇచ్చిన పారిజాత పుష్పమును ఇంద్రునకు అందించాడు. ఇంద్రుడు ఆ పుష్పాన్ని తన ఐరావతం శిరస్సుపై వుంచాడు. అంతేకాదు ఆ ఐరావతం తన కదలికల ద్వారా క్రింద జారిపడిన ఆ పుష్పాన్ని తన పాదాలతో తొక్కటం కూడా జరిగింది. ఐరావతం యొక్క చర్యని గమనించిన దూర్వాసుడు కోపోద్రిక్తుడై 'నేనిచ్చిన పుష్పాన్ని మదాంధుడవై నిర్లక్ష్య భావనతో ఐరావతం యొక్క శిరస్సుపై వుంచావు. కాబట్టి లక్ష్మీదేవి నీ స్వర్గలోకాన్ని విడిచి వెళ్లిపోవుగాక!' అని శపించాడు.

శాపానికి గురియైన ఇంద్రుడు బృహస్పతి సలహామేరకు, బృహస్పతిని, బ్రహ్మదేవుని వెంటబెట్టుకుని శ్రీ మహావిష్ణువు దగ్గరకు వెళ్ళాడు. వారి దైన్య స్థితిని గ్రహించిన శ్రీవిష్ణువు వారినుద్దేశించి మాట్లాడుతూ, 'శ్రీహరి పూజలు, నామ సంకీర్తనలు కొనసాగించండి. శ్రీ లక్ష్మి తప్పక మిమ్మల్ని అనుగ్రహిస్తుంది. అంతేకాదు త్వరలోనే శ్రీలక్ష్మి పాలసముద్రములో అవతరిస్తుంది. దేవతలందరూ కలసి క్షీరసాగర మథనం చేయండి. తప్పక లక్ష్మీదేవి ఆవిర్భావం జరుగుతుంది' అని చెప్పి దేవతలందరినీ తన అనుగ్రహంతో ఆనందింపజేశాడు.

ఆ ప్రకారంగా క్షీరసాగర మథనం జరగటం, శ్రీలక్ష్మీదేవి ఆవిర్భవించడం తిరిగి ఆమె శ్రీమహావిష్ణువు చెంతన చేరి, దేవతలందరూ కోల్పోయిన సంపదను తిరిగి పొందిన విషయం అందరకూ అవగతమే కదా!

## శ్రద్ధాంజలి

శ్రీబాబూజీ చిరకాల భక్తులు, వారణాసి వెంకట సుబ్బరామ శాస్త్రి (నానయ్య)గారు 5-10-2018 శుక్రవారం నాడు శ్రీ సద్గురు సాయుజ్యం పొందారు. వీరి వయస్సు 84 సంవత్సరాలు.

సద్గురు దేవులు వీరి ఆత్మకు శాంతిని ప్రసాదించెదరు గాక! వీరి కుటుంబ సభ్యులకు, బంధు మిత్రులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము.

# భగవంతుడే మన మేలు కోరేవాడు

- గాలి జగదీశ్

ఒక గ్రామంలో ఆత్మజ్ఞానం కలిగిన భక్తుడు, పరమ భాగవతోత్తముడు ఒక ఉండేవాడు. అతడు ఇతరులతో ఎవరితోనూ కలవకుండా, నిరంతరం భగవంతుడి యందే దృష్టిని నిలిపి, ఆత్మావలోకనంలో వుండేవాడు. ఇలా వుండగా అతని యోగ్యతనెరుగని ముఢులు కొందరు, ఏదో ఒక నెపంతో అతనిని ఆ ఊరు నుండి వెళ్ళగొట్టారు. తన దోషము లేకపోయినా కూడా తనని వారంతా అన్యాయంగా వెళ్ళగొట్టినా కూడా ఆ భక్తుడు మనస్సులో ఎట్టి వ్యతిరేక భావనా లేకుండా, ఆ భగవంతుడే ఇలా చేయిస్తున్నాడని, దీని వలన నాకు ఏదో మంచి జరుగుతుందని భావించి, సంతోషంగానే ఆ ఊరు విడిచి అడవికి వెళ్ళాడు.

అలా వెళ్ళేటప్పుడు తనకు కాలాన్ని తెలపటానికి ఒక కోడిపుంజును, పొద్దుపుచ్చటానికి భగవంతుని సంబంధమైన ఒక సద్గ్రంథాన్ని చదువుకోవడానికి ఒక లాంతరును తీసుకునిపోయి, ఒక పొదరింట్లో శుభ్రం చేసుకుని, కోడిపుంజును కట్టివేసి, చీకటి పడగానే లాంతరు వెలిగించి, చదువుకుంటూ వుండగా, ఇంతలో ఒక నక్క వచ్చి, ఆ కోడిపుంజును పట్టి చంపి తీసుకుపోయింది. అది చూసి, 'ఆహా! ఏమి విచిత్రం! నాకు జనుల సహాయం లేకపోయినా, కోడిపుంజు అయినా తోడుగా ఉంటుంది కదా అనుకుంటే, భగవంతుడు దాన్ని కూడా ఇలా చేశాడే! భగవంతుని సంకల్పమెట్లున్నదో కదా!' అనుకుని తిరిగి తన గ్రంథపఠనంలో మునిగిపోయాడు.

ఇంతలో పెద్ద సుడిగాలి వచ్చి, ఆ దీపం కూడా ఆరిపోయింది. ఇది కూడా ఆ భగవంతుని లీలే! అంతా నా మంచికే. నాకు ఇంకా ఏమి మేలు చేయదలచాడో ఆ భగవంతుడు! అనుకుని నామస్మరణ చేసుకుంటూ పడుకున్నాడు. తెల్లవారి లేచి చూడగా ఆ పొదరింటికి దగ్గరలోనే కొందరు బాటసార్లు చచ్చిపడి వున్నారు. ఆ గ్రామంలో గజదొంగలు పడి, వారందరినీ దోచుకుని, కొంతమందిని చంపివేసి ఇక్కడ పారవేశారు. అదంతా చూసిన ఈ భక్తుడు 'ఆహా! భగవంతుడు

నా మేలు కోరకే ఇదంతా చేశాడు. అకారణంగా గ్రామ ప్రజలకు నా మీద ద్వేషం కల్పించి, నన్ను ఆ గ్రామం నుండి తరిమివేయించాడు. నేను ఇక్కడ వున్నట్లు ఎవరికీ తెలియకుండా వుండటానికే నా కోడిపుంజు, నా దీపము కూడా లేకుండా చేసి నాకు రక్షణ కల్పించాడు!' అని ఎంతగానో సంతోషించాడు.

కాబట్టి యోగివంటి జ్ఞానులు మాత్రమే ఇలా తమకు కష్టం కలిగినా కూడా ఎవరినీ దూషించకుండా, అంతా భగవంతుని కృపాకటాక్షము మాత్రమే అని గుర్తించగలుగుతారు. ఎట్టి పరిస్థితులలో కూడా నిబ్బరంగా చలించకుండా ఉండగలుగుతారు. ఈ ప్రపంచమంతా ఆ పరమాత్ముని వలనే నడుస్తున్నదని గుర్తించగలరు.

# శ్రీ కృష్ణ కర్ణామృతము

**తృతీయాశ్వాసము - 21వ శ్లో॥**

**బృన్దావన ద్రుమతలేషు గవాం గణేషు**
**వేదావసాన సమయేషు చ దృశ్యతే యత్**
**తద్వేణు నాదవన పరం శిఖిపిఞ్ఛ చూడమ్**
**బ్రహ్మస్మరామి కమలేక్షణమభ్రనీలమ్ ॥**

తాత్పర్యము -

బృందావన తరునీడల యందు, ఆవుల మందలయందు, ఉపనిషత్ సిద్ధాంతముల యందు కనబడుచున్నదో, పిల్లనగ్రోవి నూదుట యందు, నెమలిపురి కిరీటముగా గలది, తామరపూలవంటి నేత్రములు గలది, నీలి మేఘము వలె నల్లనైనది యగు బ్రహ్మమను శ్రీకృష్ణుని తలచెదను.

- సుశీలా ప్రసాద

# శ్రీ కాళీగార్డెన్స్ ఆశ్రమంలో కార్యక్రమాలు

నవంబర్ 2018

02 శుక్ర - శ్రీ గురుదశమి, సత్సంగం, శ్రీ సద్గురు పాద పూజ.

06 మంగ - నరక చతుర్దశి, మాసశివరాత్రి, శ్రీసద్గురుపాదపూజ, సత్సంగం. , పావులూరు శాఖలో ఏకాహం

07 బుధ - దీపావళి అమావాస్య, శ్రీసద్గురుపాదపూజ, భక్తసమారాధన, రాత్రి 8గం.లకు టపాకాయలు కాల్చుట.

11 ఆది- నాగుల చవితి.

12 సోమవారం కార్తీక శుద్ధ పంచమి నుండి నవంబరు 20 మంగళవారం ద్వాదశి వరకు ప్రతిరోజూ ఉదయం శ్రీరామలింగేశ్వరస్వామివారికి పంచామృతాలతో, నవరసాలతో ఏకాదశ రుద్రాభిషేకాలు, లక్షబిల్వార్చన.

19 సోమవారం - కార్తీక శుద్ధ ఏకాదశి. - సామూహిక శ్రీ రమాసత్యనారాయణస్వామి వ్రతాలు.

20 మంగ - క్షీరాబ్ధి ద్వాదశి - శ్రీ సద్గురు పాద పూజ, భక్త సమారాధన.

22 గురు -గురుపూర్ణిమ, గురునానక్ జయంతి, శ్రీసద్గురుపాదపూజ, సత్సంగం, భక్తసమారాధన, సాయంత్రం 6గం.లకు జ్వాలాతోరణం, శ్రీ ఉమారామలింగేశ్వర స్వామి ఊరేగింపు. చాతుర్మాస్యదీక్ష పరి సమాప్తి.

***కార్తీక బహుళ తదియ నవంబర్ 26 సోమవారం నుండి కార్తీక బహుళ ఏకాదశి డిశంబర్ 03 సోమవారం వరకు శ్రీసద్గురుదేవుల త్రింశతి (30వ) వార్షిక పుణ్యారాధన మహోత్సవములు.***

26 సోమ - ఉదయము పూజ్యశ్రీ మాతాజీ వారిచే సాప్తాహ్నిక దీక్షా సంకల్పము, అఖండజ్యోతి ప్రజ్వలనము, పంచయజ్ఞ విధులతో దీక్షా ప్రారంభము. రాత్రి 7గం॥లకు శ్రీ సద్గురు దేవుల పుణ్యారాధన.

30 శుక్రవారం - రాత్రి 7గం॥లకు ఊంజలసేవ (డోలోత్సవం)

డిసెంబర్ 2018

1-12-2018 శనివారము : సాయంత్రం 6 గం॥లకు దీపోత్సవము, రాత్రి 7గం॥లకు శ్రీసద్గురుదేవుల పుణ్యారాధన.

02-12-2018 ఆదివారము : శ్రీ గురుదశమి- తె. జా 3గం॥లకు శ్రీ సద్గురు దేవులకు రుద్ర నమక, చమక సహిత

మహాభిషేకము, ఉదయం 7గం॥లకు సామూహిక సద్గురుపూజలు, ఉ॥10గం. శ్రీసద్గురుపాదపూజ, . సా॥5గం. హోమం. సా॥6.00గం. రథోత్సవము.

03-12-2018 సోమవారము : ప్రాతఃకాల సద్గురుపాద పూజ, దీక్షా విరమణ, హోమం పూర్ణాహుతి, సా ॥ 6-30ని॥ శ్రీస్వామివారి నగరోత్సవము.

05 బుధ - మాస శివ రాత్రి, పావులూరు శాఖలో ఏకాహం.

07శుక్ర - అమావాస్య

13 గురు - శ్రీ సుబ్రహ్మణ్య షష్టి.

16 ఆది - ధనుర్మాస ప్రారంభము.

18 బుధ - ముక్కోటి ఏకాదశి, గీతా జయంతి, ఉదయం 9॥ గంలకు శ్రీమద్భగవద్గీత పారాయణ, ముక్కోటి ఏకాదశి, ఉత్తర ద్వార దర్శనము; శ్రీ సద్గురు పాద పూజ, సత్సంగం, భక్త సమారాధన.

22 శని - పూర్ణిమ, - శ్రీదత్తాత్రేయ జయంతి. శ్రీ సద్గురు పాద పూజ.

25 మంగ - క్రిస్మస్ - శ్రీసద్గురుపాదపూజ.

31సోమ - గురు దశమి, సత్సంగము, శ్రీ సద్గురు పాద పూజ

## సమర్థ సద్గురు మాస పత్రిక సభ్యులకు విజ్ఞప్తి

ఈ క్రింద తెలిపిన సభ్యుల మాస పత్రిక చందా నవంబరు 2018, డిసెంబరు 2018, మాసాలలో ముగుస్తుంది. పత్రిక నిలిపివేసే ముందుగా మీ సభ్యత్వాన్ని పునరుద్ధరించుకొనండి.

నవంబరు 2018: AS 5489, 5715, 5718, 5720, 5721, 5722, 5723, 5736, 6639,
AS 6779, 6780, 6781, 6782, 6792, 6795, 7400, 7452, 7604,
AS 7605,7606,7607, 7608, 7609, 7610, 7612, 7614, 7615.

డిసెంబరు 2018: AS 0700, 6373, 6982, 7193, 7197, 7418, 7196, 7616, 7617,
AS 7618, 7625, 7627, 7628, 7630, 7631, 7417.

మేనేజరు

# పరిప్రశ్న

- పరాశర ప్రసాద్

ప్రాపంచిక వ్యవహారాలు చేయకుండా, గృహస్థాశ్రమంలో వున్న ఒక వ్యక్తి జీవితాన్ని కొనసాగించడం సాధ్యమేనా? అలా సాధ్యం కానప్పుడు గృహస్థాశ్రమంలో వున్న సాధకుడు మోక్షం సాధించడం ఎలా వీలవుతుంది? అన్న ప్రశ్నకు సమాధానంగా శ్రీసద్గురుదేవులు బోధ చేస్తూ..

'మానవుడు ఆహారాన్ని స్వీకరించటం, నీరు త్రాగటం, నిదురించడం, తన స్వధర్మాన్ని ఆచరించటం, భార్యా బిడ్డలను పోషించుకోవటం వంటివి ప్రాపంచిక వ్యవహారాలు ఎన్నడూ కావు. అంతే కాదు ధర్మమార్గంలో ధనాన్ని ఆర్జించటం, తన వృత్తి ధర్మాన్ని నిర్వర్తిచటం కూడా ప్రాపంచిక వ్యవహారులుగా ఎన్నటికీ పరిగణింప బడవు. వాటిని విషయాదులుగా భావించరాదు.



విషయాసక్తత అంటే జీవిత పరమార్థతకు భిన్నంగా ప్రవర్తించటమే. మనస్సు ప్రవృత్తి మార్గంలో, విషయాసక్తితో, ఆశామోహాలకు బంధింపబడి, వ్యామోహానికి దాసుడై, కీర్తిప్రతిష్ఠలు కాంక్షిస్తూ ఉన్నత పదవుల కోసం ప్రాకులాడుతూ లౌక్య ప్రవృత్తితో అక్రమ మార్గంలో ధనార్జన చేయటం లాంటివి నిషిద్ధ కర్మలు. వాటి ద్వారా దుష్కృతకర్మని ఆర్జించి, వేరొక జన్మకి సుస్థిరమైన పునాది వేసుకునే చర్యలన్నీ విషయాదులుగా పరిగణింప బడతాయి. కర్మచేయడం ఎన్నడూ తప్పుకాదు. కర్మఫలం ధ్యేయం మీద ఆధారపడి వుంటుంది. నువ్వు చేసే కర్మ ఆశామోహాలకు, విషయాసక్తికి లోబడి వుంటే అది దుష్కృతకర్మ అవుతుంది. దాని ఫలితం దానిని అనుసరించే వుంటుంది. అందువల్ల మనస్సులో దోషప్రవృత్తితో నిర్వహించే కర్మలన్నీ విషయాసక్తితో కూడినవే సుమా! మానవుడు గృహస్థు అయినా, బ్రహ్మచారి అయినా, వానప్రస్థు డయినా, సన్న్యాసియైనా మనస్సులో దోషప్రవృత్తి తొలగాలి. అది తొలగనంత వరకూ కర్మఫలము పునర్జన్మకి దోహదం చేయవచ్చు.

అయితే మనస్సులో దోషప్రవృత్తికి కారణమేమిటో సాధకులు

అందరూ గ్రహించాలి. ప్రతి కార్యానికి కారణం వుంటుంది. కార్యాన్ని నిరోధించడానికి ప్రయత్నించేకన్నా, కారణాన్ని తొలగిస్తే ఫలితం అనుకూలంగా వుంటుంది. సాధకుడు విచారణ చేస్తే మనస్సులో దోష ప్రవృత్తికి కారణం జన్మాంతర వాసనగా గుర్తించగలుగుతాడు. అందువలన దాన్ని సాధకుడు తన స్వయం కృషితో ఎన్నడూ సాధించలేడు. దానిని సాధించడానికి సద్గురుమూర్తి సమాశ్రయము అవశ్యము.

సద్గురుమూర్తి సమాశ్రయం ద్వారా మనస్సుకి గురుబోధా శ్రవణం అనే ఆలంబనాన్ని అందించడానికి సాధ్యపడుతుంది. దాని ద్వారా మనస్సు నిర్విషయమవుతుంది. గురుదేవులు తమ బోధని కొనసాగిస్తూ ఇక్కడ మీకొక దృష్టాంతాన్ని తెలియజేస్తాను దానిని ఉపమానంగా తీసుకోండి అని చెబుతూ "మానవుడు స్వప్నావస్థలో అనేక దృశ్యాలు, అనుభూతులు పొందుతాడు. అవన్నీ మనస్సు యొక్క చిత్కళలే కదా! అయితే స్వప్నావస్థ నుండి బయటకు వచ్చిన తరువాత అవన్నీ ఏమైనట్లు? అవన్నీ మనస్సులోనే లయమయ్యాయన్నమాట. అలాగే జాగ్రదావస్థలో ఈ దృశ్య ప్రపంచమంతా తనలో లయమైనప్పుడే సహజ సమాధిస్థితి సాధించినట్లు. అదే ముక్తస్థితి. అదే మోక్ష స్థితి. ఇప్పుడు చెప్పండి జగత్తులో వున్న సాధకుడే తాను ఏ ఆశ్రమంలో వున్నా ముక్తస్థితిని సాధించడానికి జగత్తు ఏ విధంగా ప్రతిబంధకమవుతుంది?" అని ప్రశ్నించారు శ్రీగురు దేవులు.

**రాధాకృష్ణులు అవతార మూర్తులు.**
**అది నీవు నమ్మినసూ, నమ్మకపోయినసూ**
**వారి ప్రేమోన్మాదమును మాత్రము ఆదర్శముగా**
**ఉంచుకోవాలి. భగవంతుని గురించి**
**నీవు కూడా అటువంటి**
**దుర్భర తపననే అలవరచుకోవాలి.**

- శ్రీ రామకృష్ణ పరమహంస

శుభాభినందనలతో ...


Grand

RADIATORS

AN ISO 9001:2008 CERTIFIED COMPANY

Manufactures of Radiators (Automobile and Industrial), Oil Coolers, Air Coolers, After Coolers, Inter Coolers, Finned Tube Coolers, Shell and Tube Heat Exchngers,Tube Bundles,Condernsers,Cooling Coils,All Pre-Heaters, Large After Coolers and Mechanically Bonded Radiators









GRAND RADIATORS

PLOT NO 131, BLOCK – D, AUTONAGAR,
VISAKHAPATNM -530012 AP, INDIA
TELPHONE: 0891-2517706, 2564538, FAX NO. 0891-2513660, 2502640
E-mail: grandradiator@yahoo.in Website: www.grandradiators.com

# దంతరుచి

- పాలూరి కాళీప్రసాద్

ఈ సృష్టి అంతా నిరాకారంగా నిండివున్న ప్రణవమే ఒక ఆకారం ధరించి, శ్రీకృష్ణ పరమాత్మగా అవతరించింది. అయినా ఆయనను తెలుసుకోవటం కష్టం కనుక మళ్ళీ ఆయనను ఎలా గుర్తించాలి, ఆరాధించాలి, చేరుకోవాలి అని మనకు చూపించడానికి ఒక గురు రూపంలో రాధాదేవిగా అవతరించింది. ప్రణవము రాధ (గురువు), కృష్ణుడు (భగవంతుడు) ఒకే శక్తి యొక్క వివిధ రూపాలు.

శ్రీకృష్ణుడు రాధతో ఇలా అంటున్నాడు - 'వదసి యది కించిదపి దంతరుచి కౌముది హరతి దర తిమిరమతి ఘోరం' - 'నువ్వు ఏ కొద్దిగా మాట్లాడినా చంద్రుని వెన్నెలవంటి నీ దంతకాంతి ఘోరమైన చీకటిని సైతం హరించి వేస్తోంది'.

నిజమే కదా. గురువంటేనే బోధ స్వరూపం. శ్రీగురుదేవులు హాస్యానికో, కోపంగానో, యథాలాపంగానో ఒక చిన్న మాట అన్నట్లుగా మనకు కనిపిస్తుంది. కానీ అదే బోధగా మారి ఘోరమైన మన అజ్ఞానతిమిరాన్ని హరిస్తుంది.

ఒకసారి తారకంగారు పి.హెచ్.డి థీసిస్‌ను శ్రీగురుదేవులకు చూపిస్తే వారు ఆ పుస్తకం పైనున్న రచయిత పేరును చూపిస్తూ 'అసలు కావలసినది ఇదే (రామ తారక పరబ్రహ్మ సన్నిధానం) అన్నారు. ఎంత చక్కటి బోధ!

ఒకప్పుడు మా ఇంట్లో ప్రతిరోజూ పాము కనబడేది. మా అమ్మమ్మ శేషమ్మగారు భయంతో శ్రీగురుదేవులకు చెబితే 'నీ పొలమంతా ఆ స్వామికి రాసి ఇచ్చెయి. అప్పుడింక రాడు' అన్నారు. మనకున్నదంతా స్వామికి సర్వసమర్పణ చేసుకుంటే మనకు మృత్యు భయం ఉండదు కదా.

ఒకసారి ధనుర్మాసంలో నా పుట్టినరోజు అని శ్రీగురుదేవులకు నమస్కరించి చాక్లెట్లు నివేదన చేస్తే వారు 'ముందొకటి నోట్లో వేసుకుని, అప్పుడు అందరికీ పంచిపెట్టు. వాళ్ళ చేతుల్లో చాక్లెట్‌తో పాటు నీ నోట్లో నుంచి రసం కూడా పడాలి' అన్నారు. ఇది పైకి హాస్యంలా కనిపించినా 'ఊరికే పుస్తకం చదివి అందరికీ అప్పచెప్పటం కాకుండా అది నీ అనుభవంలోకి తెచ్చుకుని దానితో రంగరించి చెప్పాలి' అనే అంతరార్థం అందులో వుంది.

ఒకసారి ధనుర్మాసంలో శ్రీగురుదేవులు బోధిస్తూ వుండగా, ఒక చిన్నపాప లేచి బయటకు వెళ్ళబోయింది. శ్రీగురుదేవులు 'అమ్మా! ఎక్కడికి వెడతావు కూర్చో' అన్నారు. ఆ తరువాత 'ఆ పాపను నేను అమ్మాయీ అనో, పాపా అనో, పిల్లా అనో పిలవచ్చు కదా. మరి అమ్మా! అని ఎందుకు పిలిచాను?' అని ప్రశ్నించారు. ఎవరూ సరియైన సమాధానం చెప్పలేకపోయారు. అప్పుడు వారే మళ్ళీ వివరిస్తూ 'అ అంటే బ్రహ్మబీజం. మ అమృత బీజం. ఒక్కసారి మనసారా అమ్మా అని పిలవగానే ఆ జగజ్జనని మన హృదయాలను బ్రహ్మామృతంలో ముంచి వేస్తుంది' అని బోధించారు.

అలాగే ఒక్కొక్కసారి శ్రీ గురుదేవుల సన్నిధిలో ఏ భక్తునికైనా దుర్గుణాలు ప్రేరేపిస్తే వారు వెంటనే 'ఛీ పో! ఇక్కడి నుండి' అనేవారు. మళ్ళీ తరువాత దగ్గరకు తీసుకొని 'నిన్ను కాదు నాయనా, నీలో ప్రేరేపించిన గుణాన్ని అన్నాను' అనేవారు. ఆ చిన్నమాటతో ఆ భక్తునిలోని దుర్గుణం పలాయనం చిత్తగించేది.

శ్రీ గురుదేవులు తరచుగా నన్ను ఒక లెక్క అడిగేవారు. ఆరు మూడు లోనుండి మూడు ఆరు తీసివేస్తే ఎంత? అని అడిగేవారు. నేను ప్రతి సారి 6+3 = 9; 3+6 = 9; 9-9= 0 అండీ అని చెప్పేవాడిని. చివరిసారి అడిగినప్పుడు వారే సమాధానం చెబుతూ "ఆరూ మూడు అంటే 63; మూడు ఆరు అంటే 36, తీసేస్తే 27" అన్నారు.

అయితే ఆ తరువాత ఎన్నిసార్లు ఆలోచించినా ఈ లెక్కలోని పరమార్థం ఏమిటో నా బుద్ధికి అందలేదు. ఈ మధ్యనే తెలిసింది 63 అనే అంకెలో 6 3 ఎప్పుడూ ఒకదాన్ని మరొకటి చూసుకుంటూ వుంటాయి. అంటే సామాన్య మానవుని బుద్ధి ఇంద్రియాలవైపు, ఇంద్రియాలు బుద్ధివైపు చూస్తుంటాయి. అదే పరమార్థ సాధన దశలో వున్న మానవునికి ఈ సంఖ్య 36 అవుతుంది. అంటే ఇంద్రియాలు విషయాదులవైపు చూస్తుంటే, బుద్ధి పరమాత్మ వైపు చూస్తుంది. ఈ రెండిటి వ్యత్యాసం అంటే పరమాత్మ ప్రపంచం వేరువేరనే భావన తొలగిన నాడు పరిస్థితి 27 అవుతుంది. అంటే బుద్ధి, ఇంద్రియాలు రెండూ ఒకే వైపు పరమాత్మవైపే చూడటం జరుగుతుంది.

వదసి యది కించిదపి దంతరుచి కౌముది హరతి దర తిమిరమతి ఘోరం!

(గత సంచిక తరువాయి)

# కైవల్యోపనిషత్

- రేఖ

**శమాది షట్క సంపత్తి -**

శమము, దమము, ఉపరతి, తితీక్ష, శ్రద్ధ, సమాధానము కలసి శమాది షట్క సంపత్తి అంటారు.

**శమము** అంటే అంతరేంద్రియ నిగ్రహం. మనసు, బుద్ధి, చిత్తము, అహంకారము ఈ నాలుగు అంతరేంద్రియాలని గ్రహించాలి. బాహ్యమైన పూజ అది గురుపూజ, లేదా ఏ దేవతాపూజ అయినా కావచ్చు. దానికి ముందుగా పూజచేసే స్థలాన్ని బాగా శుభ్రం చేసి, కావలసిన సామాగ్రినంతా సిద్ధం చేసుకుని, శరీరాన్ని కూడా శుభ్రం చేసుకుని పూజకు కూర్చుంటాము. ఇది సామాన్య పూజ. గురుశుశ్రూష లేదా సేవ కూడా ఒక విధమైన పూజే. దీనికి కావలసినది శుద్ధమైన, పవిత్రమైన మనసు. వారి వాక్కులు, వారి బోధ, వారి శిక్షణ, వారి ప్రసాదం ద్వారా మనలోని అహంకారం, దేహాభిమానము, ఈర్ష్య, అసూయ, ఓర్వలేనితనం వంటి దుర్గుణాలు రహితమయి, మనసు క్షాళనమవుతుంది. అప్పుడు ఏ పని చేసినా అది భగవదారాధనగానే చేస్తాడు.

**దమము** అంటే బాహ్యేంద్రియ నిగ్రహం. ఈ ఇంద్రియాలన్నిటికీ అధిపతి మెయిన్ స్విచ్ మనస్సు. ఎప్పుడయితే వివేకంతో కూడిన విచారణ ద్వారా మనస్సు కంట్రోల్‌లోకి వస్తుందో అప్పుడు స్వతహాగా బాహ్యేంద్రియాలను నియంత్రించగలము. గురుబోధని ఆచరణలో పెట్టగలుగుతాము.

**ఉపరతి** అంటే ఏ ఆత్మవస్తువునయితే తెలుసుకోవడానికి సద్గురువుని ఆశ్రయించి వున్నామో, దాని యందు నిరంతరం ఆసక్తి కలిగి వుండటము.

**తితీక్ష** అంటే సమదృష్టి కలిగి, ఓర్పు, సహనం కలిగి వుండటం. ఎవరేమన్నా చలించకుండా వుండగలగాలి. బాహ్యేంద్రియ నిగ్రహం చాలదు. శమము, ఉపరతి దృఢంగా వుంటేనే తితీక్ష సాధ్యమవుతుంది.

ఒకసారి శ్రీకృష్ణుడు, బలరాముడు, సాత్యకి వ్యాహ్యాళికి వెళ్ళినప్పుడు బలరాముడు, సాత్యకి క్రోధమనే రాక్షసుడితో పోరాడవలసి వచ్చింది. వారు బలహీనులైపోయి ఆ రాక్షసుణ్ణి జయించలేకపోయారు. కానీ శ్రీకృష్ణుడు మాత్రం నవ్వుతూ, ఏ మాత్రం చలించకుండా ఆ రాక్షసుణ్ణి బలహీనుడిగా చేసి అణిచివేసాడు. కాబట్టి దీనికి అంతరేంద్రియ నిగ్రహం అవసరం.

**శ్రద్ధ** అంటే గురువులు నేర్పించే విద్య యందు శ్రద్ధకలిగి వుండాలి.

భగవద్గీతలో శ్రద్ధను గురించి అనేకచోట్ల తెలిపారు. ఆధ్యాత్మిక సాధనకు అది ఎంతో అవసరం.

**సమాధానం** అంటే మన అనుభవం. ఉపరతి, తితీక్ష, శ్రద్ధ కలిగి వుంటే నేర్చుకున్న విద్య అనుభవానికి వస్తుంది.

**ముముక్షుత్వం** అంటే మోక్షాపేక్ష తగిన సాధన చేస్తే మోక్షం తథ్యం. బ్రహ్మవిద్య అభ్యసించడానకి సాధన చతుష్టయ సంపత్తి యొక్క ప్రాముఖ్యత అవసరం చెబుతూ ఎట్టివాడు ఆ బ్రహ్మవిద్యకు అర్హుడో తెలిపారు.

-సశేషం

## సమర్థ సద్గురు తెలుగు మ్యాగజైన్ పాఠకులకు చేయు సవినయ విన్నపము

మీరు తొలిసారిగా కట్టిన జీవిత చందా గడువు ముగిసి చాలా కాలమైనది. 2017 సంవత్సరంలో మేము చేసిన విన్నపానికి స్పందించి రెండు వేల మంది లైఫ్ మెంబర్స్‌లో, సుమారు 300 మంది పోషకులు/ రాజ పోషకులు/ మహారాజ పోషకులుగా మారారు. ఇంకా చాలామంది స్పందించ వలసినవారు ఉన్నారు.

వారందరికీ మేము చేసే విన్నపమేమనగా - మీ లైప్ మెంబర్‌షిప్ గడువు ముగిసినది కాబట్టి, ఈ క్రింద సూచించిన విధంగా చందా కట్టి పోషకులు/రాజ పోషకులు/మహారాజ పోషకులుగా నమోదు చేసికొనగలరని ఆశిస్తున్నాము.

ఆధ్యాత్మిక మాస పత్రికాభివృద్ధి కోరే దాతలను రూ.11,116/-కట్టి మహారాజపోషకులుగా, రూ. 5,116/- కట్టి రాజపోషకులుగా చేరమని వేడుకుంటున్నాము.

1. లైఫ్ మెంబర్స్‌గా 20 సంవత్సరాల పైగా ఉన్న వారు తిరిగి రూ.1,116/- కట్టి పోషకులుగా మారిన వారికి మరల 20 సంవత్సరాలు ఈ మాస పత్రిక పంపుతాము. కాబట్టి వారిని వెంటనే ఈ మొత్తం కట్టమని ప్రార్థిస్తున్నాము.
2. యాన్యువల్ మెంబర్స్‌ని కూడా రూ.1,116/-కట్టి పోషకులుగా మారమని కోరుతున్నాము.

మీ బంధు మిత్రులను, తోటి సహాధ్యాయులను సభ్యులుగా చేర్చమని కోరుతున్నాము. ఈ చందా రుసుము YSCKPM CHARITABLE TRUST - SAMARDHA SADGURU MAGAZINE A/C పేరుమీద MO/DD/Cheque గాని తీసి పంపించ ప్రార్థన.

సమర్థ సద్గురు యాజమాన్యం

శుభాభినందనలతో ...



VennTech
Manufacturer of
Ventilation System /
Air Handling Equipments
for Marine applications
PRODUCTS :
Blowers
ATU'S
Coolers
Moisture Separaters
Heat Exchangers
PLOT NO: 1-125/17/A, MIE, HAFEEZPET, MIYAPUR, HYDERABAD – 500 049.
MOBILE: 9000410044, TEL : 040 – 64100589, FAX:040-23116650
E-MAIL: VENNTEC@GMAIL.COM

# సమర్థ సద్గురు నాథుని దివ్య చరిత్ర

## బళ్ళారి శాస్త్రిగారితో శ్రీబాబు

- విజయేశ్వరానంద ప్రసాద్

శాస్త్రిగారు కాళ్ళీడ్చుకుంటూ వెనక్కి వచ్చారు గాని, మళ్ళీ అందరూ మకాం చేసిన సత్రానికి వెళ్ళటానికి మనస్సు ఒప్పలేదు. అలాగని చేసేదీ ఏమీ కనబడలేదు. శ్రీబాబు ఏమంటారో అని భయపడుతూనే సత్రం గేటు దాకా వెళ్ళేసరికి, శ్రీబాబు కొందరు భక్తులతో వస్తూ ఎదురైనారు. "ఏమండీ శాస్త్రిగారూ! బళ్ళారి వెళ్ళి, మళ్ళా యింత త్వరగా తిరిగి వచ్చేశారే!" అన్నారు. శాస్త్రిగారు నమస్కరించి "మీ నిర్ణయానికి తిరుగుండదని తెలిసి కూడ పొరపాటు చేశాను" అన్నారు. శ్రీబాబు "స్వామి కళ్యాణోత్సవం చూసి వెళ్ళండి' అని ముద్దుగా చెబితే వినక, వెళ్ళిపోతానని బయలు దేరారే! కళ్యాణాక్షతలు వేయించుకోకుండా జగన్మాత, జగత్పిత మిమ్మల్ని వెళ్ళనిస్తారా? వెళ్ళటం మీ తరమా? ఒకవేళ ఆ బస్సు బయలుదేరి, దానిలో మీరు వెళ్ళి ఉంటే, ఘోర ప్రమాదానికి గురై వుండేవారు. అందుకే 'బస్సు వెడితే వెళ్ళండి' అన్నాను. పరమేశ్వరుడు ఆ బస్సును కదలకుండా చేసి మిమ్మల్నీ, మిగతా ప్రయాణికులను కూడ రక్షించాడు. ఇది శివాజ్ఞ. శివాజ్ఞ లేకుండా చీమైనా కదలదని యిప్పుడైనా అనుభవ పూర్వకంగా తెలుసుకున్నారు గదా! అందుకని యీ రోజంతా శివుని తోనే సంతోషంగా గడిపి రాత్రికి వెడుదురు గాని" అన్నారు. కనిపిస్తున్న శివుడు శ్రీ బాబే కదా!



ఆ రోజంతా శాస్త్రిగారిని శ్రీబాబు ఎన్నో ఛలోక్తులతోనూ, శివ తత్త్వ విచారణతోనూ ఆనంద పరచి, ఆ రాత్రికి ఒక డజను యాపిల్ పళ్ళు, ఒక డజను చక్కెరకేళీలు, ఒక డబ్బా నిండా పాలకోవా బిళ్ళలు యిచ్చి "ఈ ప్రసాదం తింటూ మల్లికార్జునస్వామి వారి అల్లరి లీలలను నెమరు వేసుకుంటూ బళ్ళారి వెళ్ళండి. లేకపోతే పిల్లలు మీ నెత్తిమీద వున్న ఆ నాలుగు పరకలూ కూడ లేకుండా చేస్తారు" అన్నారు. శాస్త్రిగారు, శ్రీ బాబు పరమానుగ్రహానికి పరవశిస్తూ బళ్ళారి వెళ్ళిపోయారు.

మనం ఎంత అవసరమైన పని మీద వెళ్ళవలసి ఉన్నా, పై సంఘటనలో చెప్పినట్లు శ్రీ బాబు ఎలా ఆపేసేవారో, అలాగే ఒక్కొక్కప్పుడు

మనికి యింకా కొన్ని రోజులు ఉండే అవకాశం ఉన్నా, పూజల మధ్యలోనే మనలను అర్జంటుగా బయలుదేరి వెళ్ళి పొమ్మని పంపించిన సందర్భాలూ ఉన్నాయి. అది కూడ మనకు కలగబోయే పరమ ప్రయోజనమును గురించి చేసినదే అని ఆ తరువాత కాని మనకు తెలియదు.

శాస్త్రిగారు రాజమండ్రిలో జరిగే జయంత్యుత్సవాలకని వచ్చారు. పూర్తిగా ఉండటానికి కావలసిన శెలవు పెట్టి వచ్చారు. దసరాలకు గాని, జయంతులకు గాని శాస్త్రిగారు ఎప్పుడు వచ్చినా, శ్రీబాబు వారిని ప్రతిరోజూ తమ ప్రక్కనే కూర్చోబెట్టుకొని తమతోపాటు భోజనం పెట్టేవారు. ఆ సమయాలలో శ్రీబాబు శాస్త్రిగారితో ఎన్నో చతుర సంభాషణములతో బాటు చక్కని తత్త్వ విచారణ జరుపుతూ, పరశురామయ్యగారితో తాము గడిపిన రోజులను గుర్తు చేసుకొనే వారు.

అలాగే ఆ జయంతులలో ఒక రోజున పూజానంతరం శాస్త్రిగారు శ్రీబాబుతో కలిసి భోజనం చేస్తున్నారు. ఉన్నట్లుండి శ్రీ బాబు “అన్నగారూ! మీరు యివాళే బయలుదేరి వెళ్ళి, నవరసాలతోను తొమ్మిది రోజులు రుద్రాభిషేకం చేయించాలి” అన్నారు. శాస్త్రిగారు “బళ్ళారి వెళ్ళగానే చేయిస్తాను” అన్నారు. శ్రీబాబు “అంత ఆలస్యానికి అవకాశం లేదు. వెంటనే వెళ్ళి గుంటూరులో చేయించండి. ఈ పని అర్జెంటుగా జరగాలి. కారణం అడగ వద్దు” అన్నారు. శాస్త్రిగారు వెంటనే బయలుదేరి గుంటూరు వెళ్ళి అక్కడ శ్రీబాబు చెప్పినట్లు తొమ్మిది రోజులు నవరసాభిషేకాలతో శివాలయంలో పూజలు చేయించారు. అభిషేకాలు, పూజలు పూర్తి అయ్యేసరికి శ్రీబాబు జయంతులు ముగించుకొని గుంటూరు వచ్చారు. వారి ఆశీస్సులందుకొని శాస్త్రిగారు బళ్ళారి వెళ్ళారు.

అలా బళ్ళారి వెళ్ళిన మరునాడే ఆఫీసు పని మీద కార్వారు (పశ్చిమ సముద్ర తీరం) వెళ్ళవలసి వచ్చింది. వెయ్యి మైళ్ళ దూరం ప్రయాణం. కార్వారులో ఉండగా ఒక రోజున తమ బసలో కాలు జారి పడి ఘోర ప్రమాదం జరిగింది. డాక్టర్లు ఎక్స్‌రే చూసి ఆశ్చర్య పడుతూ “ఆ దెబ్బ ఒక అంగుళం పైకి తగిలి ఉంటే, వెన్నముక విరిగి ప్రాణానికే ముప్పు వచ్చేది. మీరు అదృష్టవంతులు కనుక ఏదో దైవ శక్తి మిమ్మల్ని కాపాడింది” అన్నారు. సాక్షాత్తు మృత్యుంజయుడే శ్రీ గురు స్వరూపంలో తమని కాపాడుకున్నాడని శాస్త్రిగారు శ్రీబాబుకు మనసారా నమస్కరించుకున్నారు.

-సశేషం

(గత సంచిక తరువాయి) విఠ్ఠ  కథలు - రమణ ప్రసాద్

# శ్రీరామకృష్ణ పరమహంస

ఉపదేశసారం :

శ్రీరామకృష్ణుడు మాటలద్వారా కాకుండా, చేతల మూలంగానే ఎక్కువ బోధించేవాడనే మాట నిజం. అతడెప్పుడూ వ్రాసి ఎరుగడు. ప్రసంగించి ఎరుగడు. కాని తన బోధలను సంభాషణల రూపంలో జిజ్ఞాసువులకు ఒసగాడు. ఆ సంభాషణలను కొన్నిటిని శిష్యులు వ్రాసి అతి జాగ్రత్తగా భద్రపరిచారు. ఆయన చెప్పినవి ఏ ప్రత్యేక మతాన్నిగాని, ఏ సాంప్రదాయాన్ని గాని వుద్దేశించినవి కావు. వివిధ మత సాధనలు అతడి విజ్ఞాన సాగరంలో లీనమై ఉన్నాయి. వాటి సారాంశమే ఈ క్రింది తత్త్వ సంగ్రహం-



"సత్యం లేక తత్త్వం స్వయంజ్యోతి. ఆ తత్త్వమే వివిధమతములచేత భగవంతుడు, అల్లా, బుద్ధుడు,శివుడు, విష్ణువు, బ్రహ్మ మొదలైన పేర్లతో సూచింపబడుతోంది. సాకారం అదే, నిరాకారం అదే. సగుణమూ అదే, నిర్గుణమూ అదే."

"బ్రహ్మం సర్వాతీతమై ఉండి పరమేశ్వరాంశతో (లీలారూపంలో) చేతనా చేతన ప్రపంచానికంతకూ మూలాధారమై, సృష్టి,స్థితి,లయాలకు కారణమై ఒప్పుతోంది. ఈ భావంతోనే బ్రహ్మం జగత్పిత అని, జగన్మాత అని సూచితమవుతోంది. జీవులూ, జగత్తూ కూడా బ్రహ్మ స్వరూపాలే."

"భక్తుడికి అతడు (భగవంతుడు) ప్రేమమూర్తి. సంసార దుఃఖాలు తనను మరచిన బిడ్డలను తిరిగి తనవద్ద చేర్చుకోవటానికై అతడు వినియోగించేఉపాయాలు. సర్వాంతర్యామి అయినా భక్తులకత్యంత ఆప్తుడు. మానవుడి హృదయాలలోనుండి వెలువడే ప్రార్థనలను అతడు ఆలకించి తన కటాక్షాన్ని అతనిపై బరపుతాడు."

"నిర్గుణ నిరాకార తత్త్వంలో ఆతడిని (భగవంతుడిని) జ్ఞానమార్గం చేత పొందవచ్చు. సగుణ సాకార రూపంలో అతడిని భక్తి మార్గంలో పొందవచ్చు. అయినా ఆత్మార్పణతో కూడుకున్న భక్తి మార్గమే మానవుడికి ఎంతో సహజము, సులభము. భగవన్నామ స్మరణ, సంకీర్తన మొదలైన సులభోపాయాలతో కూడిన నారద ప్రోక్తమైన భక్తి మార్గమొక్కటే ఈ కలికాలంలో తరుణోపాయం." అని జన సామాన్యానికి బోధించేవాడు.

"ఈ మార్గాన్ని అవలంబించినవారికి జ్ఞానఫలాన్ని ఇచ్చి బ్రహ్మైక్యాన్నికూడా ప్రసాదిస్తాడు. భక్తిమార్గంలో భగవంతుడిని తన తండ్రిగాను, తల్లిగాను, పుత్రుడుగాను, ప్రాణేశ్వరునిగాను, సన్నిహితునిగాను, ఏ ఇతర సంబంధంతో గాని భావించి భజించవచ్చును. భక్తుడి మనో భావాన్ని అనుసరించి భగవంతుడు వివిధ రూపాలలో సాక్షాత్కరిస్తూ ఉంటాడు."

"జీవులపట్ల తన అనంత కారుణ్యంతో భగవంతుడు అవతరిస్తాడు. బ్రహ్మ మార్గాన్ని, ధర్మ మార్గాన్ని లోకానికి తెలపటానికై ఒక దివ్య మానవరూపంలో అతడు ఆవిర్భవిస్తాడు. వివిధ దేశ కాలాలలో లోకానికి ఆధ్యాత్మిక జీవన మార్గాలను చూపించిన ధర్మ సంస్థాపకులు అందరూ అవతార పురుషులే. ఈశ్వరాదేశాన్ని పొందిన మహనీయులే. వారిని ఆరాధించటమూ, వారి జీవిత చరిత్ర పఠించటమూ, ఆత్మ వికాసానికి సులభోపాయాలు."

"జీవుడి వ్యక్తిత్వానికి, ఈశ్వర చైతన్యంతో అత్యంత సన్నిహిత సంబంధం ఉంది. ఎందుకంటే పరమేశ్వర చైతన్యమే ఉపాధి బద్ధమై జీవరూపంలో భాసిస్తోంది. కాబట్టి ప్రతి జీవిలో దివ్యత్వం, ఈశ్వరత్వం గర్భితంగా ఉంది. బాహ్యాంతర ప్రకృతులను వశం చేసుకొని అంతర్గతంగా ఉన్న ఈశ్వరత్వాన్ని ప్రకాశితం చేసుకోవటమే జీవిత పరమావధి."

"బ్రహ్మ సాక్షాత్కారాన్ని పొందటానికై జ్ఞానయోగం. కర్మయోగం, భక్తి యోగం, రాజయోగం అనే ముఖ్యమైన యోగాలలో వేటినైనా అవలంబించవచ్చును."

"పారమార్థిక జీవనానికి ప్రధానం శారీరిక, మానసిక, ఆధ్యాత్మిక బలం. బలమే పుణ్యం. దౌర్బల్యమే పాపం. బలానికి మూలకారణం నమ్మిక. తనపై, భగవంతుడిపై నమ్మిక. నేను పాపిననుకోవటం దౌర్బల్యం. అలాంటి దౌర్బల్యాన్ని తొలగించాలి. స్వతఃసిద్ధమైన తన దివ్యత్వాన్ని ధ్యానించటం చేత మానవుడు పాపముక్తుడు కాగలడు. నిజానికి అమృత పుత్రుడు అయిన మానవుడిని పాపి అనటమే మహాపాపం."

"సమస్త నీతి నియమాలకూ మూలాధారం నిస్స్వార్థం. నిస్స్వార్థానికి మూలాధారం వైరాగ్యం. వైరాగ్యం అంటే కామినీ కాంచనాల త్యాగం. వినిర్మల వర్తనంతో, సర్వభూతహితాచరణతో భగవంతుడిని పొందాలి అనే పరితాపంతో వైరాగ్యం ప్రజ్వలిస్తుంది. ఇలాంటి హృదయంలో భగవంతుడు ప్రతిఫలిస్తాడు. దుర్లభమైన మానవజన్మ ఎత్తి భగవద్దర్శనం పొందని వ్యక్తి జీవితం నిరర్థకం! నిరర్థకం!!"

Printed, and Published by C.V. Ramana Babu, on behalf of YOGINI SRI CHANDRA KALI PRASADA MATHAJI CHARITABLE TRUST and Printed at Samardha Sadguru Publications, D.No. 3-499, Sri Kali Gardens Ashram, Nambur - 522508, Guntur Dist., Andhra Pradesh, and published at D.No. 3-499, Sri Kali Gardens Ashram, Nambur - 522508, Guntur Dist., Andhra Pradesh. Editor - DUGGIRALA JAGANMOHANA BALA KRISHNA LAL